తెలంగాణ జాతీయ దినపత్రిక
# ప్రజా మంటలు
సంపుటి : 4
సంచిక :
పేజీలు - 8
వెల- రూ 5:00 96
www.prajamantalu.com
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
శనివారం 23, సెప్టెంబర్-2023
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## ఇచ్చిన హామీలను కాంగ్రెస్ రాష్ట్రాల్లో అమలు



3లో..

## కార్మికుల వేజ్‌బోర్డు ఆదాయంతో
# భారీగా కోతలు



భూపాలపల్లి,సెప్టెంబర్22 : ప్రాణాలకు తెగించి 650 మీటర్ల లోతున భూమి పొరల్లోకి వెళ్లి బొగ్గును వెలికితీస్తూ దేశానికి వెలుగులు అందిస్తున్న బొగ్గుగని కార్మికుల బతుకులకు కేంద్రం భరోసా కరువయింది. సంపాదించిందంతా ఆదాయపు పన్ను కట్టడానికే పోతున్నది. సైన్యం, నౌకాదళం ఉద్యోగుల మాదిరిగా తమకు కూడా ఆదాయపు పన్నులో మినహాయింపు ఇవ్వాలని సింగరేణి కార్మికులు ఏండ్ల తరబడి చేస్తున్న డిమాండ్ బుట్టదాఖలైంది. ప్రాణాలకుతెగించి సింగరేణి కార్మికులు పడే శ్రమను అర్థం చేసుకున్న సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే వారికి ఆదాయపు పన్నులో మినహాయింపు ఇవ్వాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు. కానీ కేంద్రం ఇంతవరకు స్పందించలేదు. కార్మికులు ప్రతిఏటా ఇన్‌కం ట్యాక్స్ రూపంలో వేల రూపాయలు చెల్లిస్తున్నారు. తాజాగా 11వ వేజ్‌బోర్డుకు సంబంధించి 23 నెలల ఎరియర్స్‌ను సింగరేణి యాజమాన్యం కార్మికులకు చెల్లించింది. ఒక్కో కార్మికునికి రూ. 2 లక్షల నుండి రూ. 4 లక్షల వరకు వచ్చాయి. కాగా అందులో 20 నుంచి 30 శాతం ఆదాయపు పన్ను కోత పడింది. ఇటు ఇచ్చినట్టే ఇచ్చి అటు ఆదాయ పన్ను రూపంలో లక్షల రూపాయలు కోత విధించారని కార్మికులు వాపోతున్నారు. బొగ్గుగని కార్మికులకు ఆదాయ పన్నును రద్దు చేసేలా జాతీయ కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవడంలేదని కార్మికవర్గం ప్రశ్నిస్తున్నది. తెలంగాణ ప్రభుత్వంలా జాతీయ పార్టీలు ఆయా

## ఈ సమస్య రాజకీయాన్ని మించినది
# చెలగాటం వద్దు!



న్యూఢిల్లీ,సెప్టెంబర్22 : తమిళనాడు క్రీడా మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మాన్ని తీవ్రంగా ఖండించి.. దాని నిర్మూలనకు పిలుపునివ్వటంతో పాటు.. అది ప్రాణాంతక అంటు వ్యాధులతో సమానం అన్నారు. ఈ వ్యాఖ్యలు చేసి కొన్ని వారాలు గడిచాయి. రాజకీయ నాయకులు మామూలుగా చేసే అనేక ఇతర సంచలనాత్మక ప్రకటనల వలె కాకుండా ఇది చాలా కాలం పాటు కొనసాగుతుంది. ప్రతి రోజు ఎవరో ఒకరు దీనిపై స్పందిస్తున్నారు. వాదోపవాదనలు జరుగుతున్నాయి. మరోవైపు, ఉదయనిధి తన వ్యాఖ్యాలకు కట్టుబడి ఉన్నానంటూ పదే పదే చెబుతున్నారు. మరోవైపు, జూనియర్ స్టాలిన్ సనాతాన ధర్మంపై వ్యాఖ్యలు చేయటంతోనే... .భారతీయ జనతా పార్టీ ఏ మాత్రం కాలయాపనచేయకుండా ఎదురుదాడికి దిగింది. అయితే, ఆ పార్టీ ఉదయనిధి కన్నా ..విపక్ష కూటమి'ఇండియా'ని ఎక్కువ టా÷–గ్గ౦÷ట్ చేయటం విచిత్రం ఏమీ కాదు. నిజానికి ఉదయనిధి చేసిన వ్యాఖ్యానంలో రాజకీయ ఉద్దేశం కన్నా అసమానతలకు పాల్పడే సాంఘిక దురాచారాన్ని తీవ్రంగా మందలించటం కనిపిస్తుంది. కానీ, భారతీయ జనతా పార్టీ అలా చూడలేదు. హిందూ మతానికి మూలాధారంగా పరిగణించబడే ధర్మాన్ని రక్షించడానికే అనే విధంగా మాట్లాడుతోంది. ఎంతగా అంటే, ఉదయనిధి విమర్శకు 'సరైన సమాధానం' ఇవ్వాలని తన మంత్రులను ప్రోత్సహించే బాధ్యతను ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్నారు. ఉదయనిధికి చెందిన డిఎంకె పార్టీ భాగస్వామిగా ఉన్న 'ఇండియా' సంకీర్ణంపై ఆయన వ్యాఖ్యలు వ్యతిరేక ప్రభావం చూపుతాయని కొందరు పరిశీలకులు బావిస్తున్నారు. ఎందుకంటే ఇది ఎన్నికల ముందు విశ్వగురువుకు అందివచ్చిన ఆయుధం. వాస్తవానికి ఉదయనిధి లేవనెత్తినది ఏ ఐదేళ్ల ఎన్నికల చక్రం కంటే ఎక్కువ కాలం ప్రభావం చూపే అస్తిత్వ చర్చ, ఎందుకంటే తమ ప్రమేయం లేకుండానే, ఒక నిర్దిష్ట సామాజిక క్రమంలో పుట్టిన కారణంగా సనాతన ధర్మం యొక్క బరువు కింద కొట్టుమిట్టాడుతున్న కోట్లాది మందిపై ఇది ప్రభావం చూపుతుంది. ఇది భారతదేశం కంటే చాలా పెద్దది, ఎందుకంటే ఇది భారతదేశం యొక్క ఆలోచనకు ముందు మన చరిత్రలో దాని మూలాలను కలిగి ఉంది. ఐతే, పాలక యంత్రాంగం ఈ ప్రకటనను భారత్‌ను సమర్థించేదిగా అర్థం చేసుకోవచ్చు, కానీ ఇక్కడ ఉద్దేశం అది కాదు. సనాతన ధర్మం యొక్క విభజన, అణచివేత స్వభావం గురించి ప్రాచీన కాలం నుండి విమర్శలు ఉన్నాయి. దాని విమర్శకుల సుదీర్ఘ జాబితాను చూడాలంటే



# కడియంకు మా సంపూర్ణ మద్దతు

హైదరాబాద్,సెప్టెంబర్22 : స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి బీఆర్ఎస్ నేతలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ప్రగతి భవన్‌లో జరిగిన ఈ సమావేశానికి ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి హా జరయ్యారు. ఈ సందర్భంగా రాజయ్యకు సముచిత స్థానం కల్పిస్తామని మంత్రి కేటీఆర్ భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో కడియం శ్రీహరి అభ్యర్థిత్వానికి ఎమ్మెల్యే రాజయ్య సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నియోజకవర్గంలో పార్టీ గెలుపునకు కృషిచేస్తానని చెప్పారు. తనకు మద్దతు ప్రకటించడం పట్ల రాజయ్యకు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు. కాగా, వచ్చే ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కడియం శ్రీహరిని ప్రకటించిన విషయం తెలిసిందే.

# బోగ శ్రావణి కవితను విమర్శించడం సరికాదు
### బీఆర్ఎస్ ను విమర్శిస్తే ఊరుకోము
### - కౌన్సిలర్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్



వివరాలు 4లో..

# తెలంగాణ రాష్ట్రంలో మోస్తరు వర్షాలు



## హైదరాబాద్‌లో రహదారులన్నీ జలమయం

హైదరాబాద్,సెప్టెంబర్22 : హైదరాబాద్ సహా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తున్నది. శుక్రవారం తెల్లవారుజాము నుంచి హైదరాబాద్‌లోని ఖైరతాబాద్, అమీర్‌పేట, పంజాగుట్ట, ఎస్ఆర్‌నగర్, సనత్ నగర్, బోరబండ, కాప్రా, ఈసీఐఎల్, మల్కాజిగిరి, ముషీరాబాద్, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, మూసాపేట, ప్రగతి నగర్, నిజాంపేట, బాచుపల్లి, సైదాబాద్, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీ నగర్, వనస్థలిపురం, ఉప్పల్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండా పూర్‌లో వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో రహదారులు జలమయ మయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తున్నది. దీంతో సింగరేణి గనుల్లో

# సినీహీరో నవదీప్ శనివారం కోర్టుకు హాజరుకావల్సిందే..?



హైదరాబాద్,సెప్టెంబర్22 : సినీ నటుడు నవదీప్‌కు తెలంగాణ స్టేట్ యాంటి నార్కొటిక్ బ్యూరో (టీనాబ్) గురువారం జారీచేసింది. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని టీనాబ్ (హెచ్‌న్యూ) కార్యాలయానికి శనివారం (23న) విచారణకు హాజరుకావాలని నోటీసులో ఆదేశించింది. టీనాబ్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్ నేతృత్వంలోని బృందం గుడిమల్కాపూర్ పోలీసులతో కలిసి నోటీసులను నవదీప్‌కు ఇంటి వద్ద అందజేశారు. ఇటీవల మాదాపూర్‌లోని ప్రెష్ లైవ్ అపార్టుమెంట్‌పై గుడిమల్కాపూర్ పోలీసులతో కలిసి టీనాబ్ దాడి చేయడంతో డ్రగ్ పార్టీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో అరెస్టయిన సినీ ఫైనాన్సియర్ వెంకటరత్నారెడ్డి, భాస్కర్ బాలాజీ, మురళీ లింక్‌లను ఆరా తీయడంతో నటుడు నవదీప్ పేరు బయటపడింది. జూబ్లీహిల్స్‌కు చెందిన నవదీప్ స్నేహితుడైన రామ్‌చంద్‌తో కలిసి డ్రగ్స్ సేవిస్తున్నట్టు విచారణలో తేలింది. దీంతో రామ్‌చంద్‌ను ఇటీవల పోలీసులు అరెస్టు చేయగా, నవదీప్ పరారీలో ఉంటూ ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలో 41 సీఆర్‌పీసీ నోటీసులు ఇచ్చి నవదీప్‌ను విచారించాలని న్యాయస్థానం సూచించింది. ఇందులో భాగంగానే నవదీప్‌ను టీనాబ్ విచారించనున్నది. మాదక ద్రవ్యాలను ఉక్కుపాదంతో అణిచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన టీనాబ్ నిఘాతో మాదాపూర్ డ్రగ్ పార్టీ కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి. ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి వారితో సంబంధాలు ఉన్న వారందరి పేర్లను టీనాబ్ సేకరించగా 34 మంది పేర్లు బయటపడ్డాయి. ఇందులో ఇప్పటి వరకు

# ఆర్జేడి ఆఫీసులో ముగిసిన సోదాలు

హైదరాబాద్,సెప్టెంబర్22 : హైదరాబాద్‌లోని విద్యాశాఖ ఆర్జేడీ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ సోదాలు మిగిశాయి. ఏడీ పూర్ణచందర్ రావు, సూపరింటెండెంట్ జగ్జీవన్, ఆర్జేడీ పీఏ సతీశ్‌లను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ముగ్గురిని రిమాండ్‌కు తరలించనున్నారు. ఈ ముగ్గురు సీబీఎస్ఈ స్కూల్ అనుమతి కోసం రూ.80 వేలు లంచం తీసుకుంటు ఏసీబీకి పట్టుబడిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి ఆర్జేడీ విజయ లక్ష్మిని అధికారులు ప్రశ్నించనున్నారు. పాఠశాల అనుమతి విధివిధానాలను గురించి తెలుసుకోనున్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జేడీ) కార్యాలయంలో అయోస్లా సాయి పూర్ణచందర్‌రావు ఏడీగా, దొడ్డి జగ్జీవన్ సూపరింటెండెంట్‌గా, ఆర్జేడీ పీఏగా జూనియర్ అసిస్టెంట్ సతీశ్ పని చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలానికి చెందిన శేఖర్ తన స్కూల్‌ను అప్‌గ్రేడ్ చేయాలని దరఖాస్తు చేసుకోగా, పని కావాలంటే ఏడీ, సూపరింటెండెంట్‌కు రూ.80 వేలు లంచం ఇవ్వాలని సతీశ్ డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. గురువారం బాధితుడు సూపరింటెండెంట్ ద్వారా అసిస్టెంట్ డైరెక్టర్‌కు 80 వేలు ఇవ్వగా, అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇద్దరు అధికారులతో పాటు ఆర్జేడీ పీఏను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.

# మాదిగ యువతీ, యువకులను పారిశ్రామిక వేత్తలుగా ' మిక్కీ ' తీర్చి దిద్దాలి
### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్




వివరాలు 4లో..

## ప్రజానాడి




# కోయంబత్తూరు నుంచి పోటీ చేయనున్న కమల్ హాసన్

కోయంబత్తూరు,సెప్టెంబర్ 22 : దిగ్గజ నటుడు, మక్కల్ నీది మయ్యంపార్టీ అధినేత కమల్ హాసన్ లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. కోయంబత్తూరు నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేయనున్నారు. మక్కల్ నీది మయ్యం పార్టీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం కోయంబత్తూరులో జరిగిన భేటీలో పాల్గొన్న కమల్ హాసన్.. కేంద్రంలోని బీజేపీ సర్కారుపై విమర్శలు గుప్పించారు. ఇటీవల జరుగుతున్న పరిణామాలను చూసి బీజేపీ సర్కారు ఓర్వలేకపోతోందని అన్నారు. గత తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినా.. తాను బాధపడలేదని చెప్పారు. హిందీ భాషపైనా కమల్ హాసన్ కీలక వ్యాఖ్యలు చేశారు. హిందీని పూర్తిగా వ్యతిరేకించాలని తాను అనడం లేదని చెప్పారు. 'తమిళంలో జీవించమనే మేం కోరుతున్నాం. హిందీ మాత్రమే మాట్లాడాలని అంటే.. మేం వ్యతిరేకిస్తాం' అని పేర్కొన్నారు. తమిళనాడు రాష్ట్రమంతటికీ మంచి నాయకత్వం అవసరం ఉందని అన్నారు. పెరియార్ ఏ ఒక్క పార్టీకో చెందిన వ్యక్తి కాదని కమల్ హాసన్ పేర్కొన్నారు. ఆయన తమిళనాడు అంతటికీ సొంతమని అన్నారు. 'దేవుడు లేడు అని చెప్పడం పెరియార్ ఉద్దేశం కాదు. ఆయన తన చివరి శ్వాస వరకు సమాజం కోసం జీవించారు. డీఎంకే గానీ, మరే ఇతర పార్టీ గానీ పెరియార్?ను తమకు చెందిన వ్యక్తిగా చెప్పుకోవడం సరికాదు' అని కమల్ చెప్పుకొచ్చారు. అంతకుముందు, చెన్నై నుంచి విమానంలో కోయంబత్తూరుకు చేరుకున్న కమల్ హాసన్?కు పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో కమల్ హాసన్ పోటీ చేశారు. కోయంబత్తూరు సౌత్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన.. బీజేపీ అభ్యర్థి వనతి శ్రీనివాసన్ చేతుల్లో ఓడిపోయారు.

# ఎన్డీయే కూటమిలో జేడీఎస్
### వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కలిసే పోటీ!
### అమిత్ షా, జేపీ నడ్డాలతో కుమారస్వామి భేటీ

కర్ణాటక,సెప్టెంబర్ 22 : కర్ణాటకకు చెందిన జనతా దళ్ సెక్యూలర్(జేడీఎస్).. భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని ఎన్డీయే కూటమిలో అధికారికంగా చేరింది. బీజేపీ అగ్రనేతలు అమిత్ షా, జేపీ నడ్డాలతో భేటీ అనంతరం జేడీఎస్ నేత, కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి ఎన్డీయేలో చేరుతున్నట్టు ప్రకటించారు. ఈ తాజా పరిణామంతో కర్ణాటకలో బీజేపీ, జేడీఎస్ మధ్య పొత్తు పొడుపులపై గత కొన్నాళ్లుగా వస్తోన్న వార్తలకు ముగింపు పలికినట్లయింది. కాగా, కర్ణాటకలో ఈ రెండు పార్టీల మధ్య సీట్ల కేటాయింపులకు సంబంధించిన వివరాలు మాత్రం ఇంకా తెలియాల్సి ఉంది. రెండు పార్టీల పొత్తు ప్రకటనకు ముందు జరిగిన కీలక భేటీలో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కూడా పాల్గొన్నారు. ఈ చేరికతో ప్రధాని నరేంద్ర మోదీ విజన్ మరింత బలోపేతమవుతుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు. అమిత్ షా సమక్షంలో కర్ణాటక మాజీ సీఎం, జేడీఎస్ నేత హెచ్‌డీ కుమారస్వామి సమావేశమయ్యారని నడ్డా ట్విట్టర్ వేదికగా తెలిపారు. ఎన్డీయేతో కలిసి జేడీఎస్ పనిచేసేందుకు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. జేడీఎస్‌ను హృదయపూర్వకంగా తమ కూటమిలోకి ఆహ్వానిస్తున్నట్లు నడ్డా పేర్కొన్నారు. ఈ నిర్ణయం ఎన్డీయేను, ప్రధాని నరేంద్ర మోదీ 'న్యూ ఇండియా, స్ట్రాంగ్ ఇండియా' విజన్‌ను మరింత బలోపేతం చేస్తుందని ఆయన ట్వీట్ చేశారు. అభివృద్ధి చెందిన భారత్‌పై మోదీజీకి ఉన్న నమ్మకం ఉంచి జేడీ(ఎస్) ఈ నిర్ణయం తీసుకున్నట్లు నేను భావిస్తున్నానాని కేంద్ర హెూం మంత్రి అమిత్?షా పేర్కొన్నారు. ఇటీవలే జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని చవిచూసిన జేడీఎస్.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తామని గతంలో చెప్పింది. ఈ నేపథ్యంలోనే బీజేపీ సీనియర్ నేత, మాజీ సీఎం యడియూరప్ప లోక్‌సభ ఎన్నికల్లో జేడీఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉంటుందని సంకేతాలు ఇచ్చారు.

prajamantalau daily pages (23-09)(4 pages)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 9/23/2023 5:24 AM Page 2



# భారీగా కోతలు

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రాల్లో ఎందుకు చేయడం లేదని నిలదీస్తున్నారు. సింగరేణిలో అండర్‌గ్రౌండ్‌లో పనిచేసే కార్మికులకు రూ.10 వేలు మాత్రమే ఆదాయ పన్నులో మినహాయింపు ఇస్తున్నారని, ఈ అలవెన్స్‌ను సైతం పెంచే విధంగా పోరాటం చేయలేని జాతీయ కార్మిక సంఘాలు మొత్తం ఆదాయపు పన్నును ఎలా రద్దు చేయిస్తాయని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. భూమి పొరల్లోకి వెళ్లి బొగ్గును వెలికితీసే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన వారెందరో ఉన్నారు. అలాంటి కార్మికుల నుంచి ఆదాయ పన్ను వసూలు చేయడం సరికాదు. సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను మినహాయింపు ఇవ్వాలని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేయించి కేంద్రానికి పంపారు. అయినా కేంద్రం యథేచ్ఛగా కార్మికుల నుంచి ఆదాయ పన్ను ముక్కు పిండి వసూలు చేస్తున్నది. తెలంగాణలోని బీజేపీ, కాంగ్రెస్ నేతలు, జాతీయ కార్మిక సంఘాల నేతలు మౌనం వీడాలి. ఆదాయ పన్ను రద్దుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలి.

# తెలంగాణ రాష్ట్రంలో మోస్తరు వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. కేటీకే ఉపరితల గని-2, 3లో బొగ్గు ఉత్పత్తి ఆగిపోయింది. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాలకు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కే.సముద్రం మండలం అర్పణపల్లి బ్రిడ్జిపై వట్టివాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. దీంతో కే.సముద్రం నుంచి గూడూరుకు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో భారీ వాన పడుతున్నది. రాగల రెండు రోజుల పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వాన పడుతుందని చెప్పింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# చెలగాటం వద్దు!

(మొదటిపేజీ తరువాయి)

బుద్ధుడైన సిద్ధార్థ గౌతముడితో ప్రారంభించాలి. సనాతన ధర్మం ప్రవచించిన జన్మ-ఆధారిత వివక్షత కలిగిన కుల వ్యవస్థ, స్త్రీలను లొంగదీసుకోవడం వంటి వాటికి వ్యతిరేకంగా పుట్టినదే 'సంఘ'. బుద్ధుని తర్వాత అశోకుడు సనాతన ధర్మానికి బలమైన శత్రువుగా మారాడు - ఎంతగా అంటే మగధ సామ్రాజ్య సింహాసనాన్ని అధిరోహించడాన్ని ఆనాటి సనాతనవాదులు వ్యతిరేకించారు. చారిత్ర పుస్తకాలను తిరగేస్తే , ఆత్మాహుతి బ్రాహ్మణులు అతని జీవితంలో చేసిన అనేక ప్రయత్నాల గురించి తెలుస్తాయి. ఎందుకంటే అశోకుడుకర్మకాండను అంతం చేయడానికి ప్రయత్నించాడు, అతడు జన్మ ఆధారిత ఆధిపత్యం కంటే యోగ్యతను ఎంచుకున్నాడు. అతడు బౌద్ధమతాన్ని ఆలింగనం చేసుకోవటం దానిని ఆనాటి ప్రధాన మతంగా మార్చింది, అలాగే సనాతన ధర్మానికి ప్రత్యక్ష ముప్పుగా మారింది. దీనిని సహించలేని సనాతనీయులు అశోకుని అనంతర కాలంలో అత్యంత క్రూరంగా వ్యవహరించారు. పుష్యమిత్ర సుంగ అనే బ్రాహ్మణ యోధుడు చేసిన నమ్మక ద్రోహంతో మౌర్య రాజవంశం అంతమైంది. చివరి మౌర్య రాజు బృహద్రథుడిని అతని సైన్యాధిపతి పుష్యమిత్ర చంపాడు. తదనంతరం, భారత ఉపఖండంలో మళ్లీ అభివృద్ధి చెందింది. భారతదేశానికి తూర్పున ఉన్న ప్రతీ దేశాన్ని బౌద్ధం తాకింది..కానీ అది పుట్టిన దేశంలో మాత్రం దాని పూర్వ వైభవం నీడగా మాత్రమే పరిమితమైంది. ఉదయనిధి తన వైఖరి గురించి స్పష్టంగా చెప్పాడు - కుల ఆధారిత సామాజిక విభజన, అణచివేతలో పాతుకుపోయిన సనాతన ధర్మాన్ని అతను వ్యతిరేకించాడు. దీనికి విరుద్ధంగా, సనాతనవాదులు ఉదయనిధికి వ్యతిరేకంగా హత్య బెదిరింపులు ప్రకటించారు. అతను మారణహోమానికి పిలుపునిచ్చాడని అతని వాదనలను వక్రీకరించారు. దేవాలయాల ముందు డోర్‌మాట్లుగా ఉపయోగించిన అతని ఫోటోలను హిందూ భక్తులు తొక్కే వీడియోలను ప్రసారం చేశారు. ఇతర మతాలను ఏమీ అనలేక సనాతనధర్మంపై పడ్డాడంటూ గౌరవ మంత్రులు అతన్ని ఎగతాళి చేశారు. ఇవన్నీ చేశారు కానీ సనాతన ధర్మంలో వారు గర్వించేది ఏమిటో ప్రజలకు వివరించలేదు. అలాంటప్పుడు, దాని మూలాల్లోనే ఉన్న విభజించే ధర్మ నిర్మూలనకు కృషి చేస్తానని ఉదయనిధి ప్రకటించడంలో తప్పు ఎలా అవుతుంది? సనాతన ధర్మాన్ని విమర్శించడం ఇతర మతాలు అనుసరించే తిరోగమన చర్యలకు ఆమోదం కాదు. ఇది మన మధ్య నివసించే లక్షలాది మందిని ప్రభావితం చేస్తుంది. ఇదే ఉదయనిధి స్టాలిన్ వంటి వారి ఆందోళన. సనాతన ధర్మాన్ని అనుసరించే వారు జన్మ ఆధారిత కుల విభజన, వివక్షకు మద్దతుదారులైతే, వారు గొడవలు కాకుండా తమ వైఖరిని తెలియజేయాలి. వారి విధేయత అందరినీ సమానంగా చూసే రాజ్యాంగం కంటే కొంతమందికి ప్రయోజనం చేకూర్చడానికి, చాలా మందిని అణచివేయడానికి ఏర్పడిన అసమాన వ్యవస్థకు అయితే, వారు దానిని స్పష్టం చేయాలి. ఒకవైపు అంబేద్కర్‌ను గౌరవిస్తున్నామంటూనే, అవకాశం వచ్చిన ప్రతిచోటా రాజ్యాంగాన్ని అవమానించే చర్యలకు పాల్పడుతుండటాన్ని చూస్తూనే ఉన్నాం. అది, పార్లమెంటు భవనంలో మతపరమైన ఆచారాలు నిర్వహణ కావచ్చు.. లేదంటే ఎన్నికల ర్యాలీలలో మైనారిటీలకు వ్యతిరేకంగా మతపరమైన ప్రకటనలు కావచ్చు. కాబట్టి, సనాతన ధర్మం పట్ల తన విధేయత విస్తృతమైనదని మోడీ కుండబద్దలు కొట్టినట్టు ప్రకటించాలి. ఎందుకంటే, ఈ చర్చ మోడీ కన్నా చాలా పెద్దదని చరిత్ర చెబుతోంది. సనాతన ధర్మ రక్షకునిగా బీజేపీ నేడు ఆవిర్భవించినప్పటికీ, ఎందరో సంఘ సంస్కర్తలు, ఆలోచనాశీలురు ఇంతకన్నా బలమైన శత్రువులతో పోరాడారు. వాస్తవానికి, సనాతన ధర్మంలో అంతర్నిర్మితమైన అణచివేతకు వ్యతిరేకంగా మాట్లాడకపోవడం వల్ల సాఫ్ట్ హిందుత్వం చేటు చేసింది. అనేక సంవత్సరాలపాటు వివక్షను ఎదుర్కొంటూ మౌనంగా ఉండటాన్ని ఎంచుకున్న అటువంటి సాఫ్ట్ హిందుత్వ విధానం మరింత ఎక్కువగా ప్రజానీకాన్ని సనాతన ధర్మంలోకి నెట్టివేసింది. ఈ రోజు వారిలో చాలా మంది తాము అణగారిన, అణచివేయబడిన వారని గుర్తించడంలో విఫలమయ్యారు. ఫలితంగా, వారు కఠోర హిందుత్వానికి పదాతి దళంగా మారారు. ఏదేమైనా, ఒకప్పుడు 2,000 సంవత్సరాల క్రితం అశోకుని వంటి వారు చేసిన పోరాటాలనే నేడు సనాతన ధర్మ వ్యతిరేకులు పోరాడవలసి రావడం విచారకరం. ఇది తిరోగమన సామాజిక అభ్యాసాల ఉనికిని చూపుతుంది. చంద్రుడిపైకి అంతరిక్ష నౌకలను పంపడంలో విజయాన్ని ప్రకటిస్తూనే ఇంకా కులం, మతాల దుర్గంధంలో కూరుకుపోతున్న సమాజంలో మనం జీవిస్తున్నామనటానికి ఇది నిదర్శనం. ఏది ఏమైనప్పటికీ, ఉదయనిధి వ్యాఖ్యలు కోట్లాది మంది అణగారిన వర్గాల అస్తిత్వానికి శాపమైన ఈ అంశంపై అవసరమైన వెలుగును ప్రసరించజేశాయి. భారతదేశం ఎప్పుడైనా ప్రగతిశీల ప్రపంచ క్రమంలోకి వెళ్లాలంటే దీనిని సమర్ధవంతంగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

# సినీహీరో నవదీప్ శనివారం కోర్టుకు హాజరుకావల్సిందే..?

(మొదటిపేజీ తరువాయి)



12 మందిని అరెస్టు చేశారు. చాలామంది తమ ఫోన్లను స్విచ్ఛాఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్లారు. మరికొందరు ముందస్తు బెయిల్ కోసం న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. తాజాగా ఈవెంట్స్ నిర్వాహకుడు కలహర్‌రెడ్డి, స్నార్ట్ పబ్ నిర్వాహకుడు సూర్య ముందస్తు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించగా, 26న పోలీసుల ముందు హాజరుకావాలని ఆదేశిస్తూ, అరెస్టు చేసి బెయిల్ మంజూర్ చేయాలని మరో పోలీసులకు కూడా ఆదేశాలు జారీ చేసింది. తన పేరు బయటకు రాగానే ఆందోళన చెందిన నవదీప్.. తాను ఎక్కడికీ పారిపోలేదని టీవీలకు ఫోన్ ఇన్‌లు ఇచ్చాడు. న్యాయస్థానాన్ని ఆశ్రయించి కోర్టు ఆదేశాలు పొందాడు. గతంలోనూ నవదీప్‌పై డ్రగ్ ఆరోపణలున్నాయి. తెలుగు సినీ ఇండస్ట్రీలో తరుచూ ఎవరో ఒకరు డ్రగ్‌కు సంబంధించిన కేసుల్లో అరెస్టవుతున్నారు. నవదీప్‌ను విచారిస్తే మరింత మంది డ్రగ్ వినియోగదారుల పేర్లు బయటకొచ్చే అవకాశాలున్నాయి. డిమాండ్, సైప్లె లింక్‌లను తెగ్గొడితేనే డ్రగ్స్ అనేవి రాష్ట్రంలోకి రాకుండా ఉంటాయని టీనాబ్ డైరెక్టర్ సీవీ ఆనంద్ మాదక ద్రవ్యాల వ్యవహారంలో కఠినంగా ఉంటున్నారు.

# ఐఫోన్ కోసం బారులు

## ఎక్స్ఛేంజ్ ఆఫర్లకు అవకాశం



హైదరాబాద్,సెప్టెంబర్22 : భారత్‌లో యాపిల్ అభిమానులకు శుభవార్త. ఇటీవలే విడుదలైన యాపిల్ ఐఫోన్ 15 సిరీస భారత్‌లో అందుబాటులోకి వచ్చింది. ఈ ఫోన్ అమ్మకాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటల నుంచే యాపిల్ స్టోర్స్, వెబ్‌సైట్‌లో వీటి విక్రయాలు మొదలయ్యాయి. ఈ ఫోన్లను సెప్టెంబర్ 12న యాపిల్ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ప్రీ బుకింగ్స్ కూడా సెప్టెంబర్ 15 నుంచే ప్రారంభమయ్యాయి. ఇవాళి నుంచి ఈ ఫోన్లను కొనుగోలు చేసుకోవచ్చు. ఐఫోన్ 15 సిరీస్‌లో మొత్తం నాలుగు మోడల్స్ అందుబాటులో ఉన్నాయి. ఐఫోన్ 15, ఐఫోన్ 15 ప్లస్, ఐఫోన్ 15 ప్రో, ఐఫోన్ 15 ప్రో మాక్స్. ఐఫోన్ 14 సిరీస్ ఫోన్లతో పోల్చితే ఐఫోన్ 15 సిరీస్ ఫోన్లకు కీలక అప్ గ్రేడ్స్ చేసింది ఆపిల్. 48 మెగా పిక్సెల్ కెమెరా, యూఎస్బీ-సీ పోర్టు, కొత్త చిప్ సెట్, డైనమిక్ ఐలాండ్ తో పాటు మరిన్ని మార్పులు చేసింది. లుక్ కాస్త సేమ్ కన్పిస్తున్నా, ఫీచర్లు, పెర్ఫామెన్స్ విషయంలో మాత్రం ఇంకా బెటర్ గా ఉండనుంది. ఇక ఐఫోన్ 15, 15 ప్లస్ ఫోన్లు 128 జీబీ, 256 జీబీ, 512 జీబీ వేరియంట్లలో, పింక్, ఎల్లో, గ్రీన్, బ్లూ, బ్లాక్ కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉన్నాయి. 128 జీబీ బేస్ స్టోరేజీ ఐఫోన్ 15 ప్రారంభ ధర రూ. 79,900 కాగా, 15 ప్లస్ ధర రూ. 89,900గా ఉంది. ఐఫోన్ 15 ప్రో 128 జీబీ వేరియంట్ ప్రారంభ ధర రూ. 1,34,900 నుంచి ప్రారంభం కానుండగా, 15 ప్రో మ్యాక్స్ 256 జీబీ వేరియంట్ ధర రూ. 1,59,900గా ఉంది. ఇక ఆపిల్ 15 సిరీస్ కోసం వినియోగదార్లు ఢిల్లీ, ముంబైలోని యాపిల్ రిటైల్ స్టోర్ల ముందు క్యూ కట్టారు. తెల్లవారుజాము నుంచే ఈ ఫోన్‌ను దక్కించుకునేందుకు పడిగాపులు కాస్తున్నారు. దీంతో ఆయా స్టోర్ల వద్ద భారీ క్యూలు దర్శనమిస్తున్నాయి. మరో విశేషం ఏంటంటే.. ప్రారంభ సేల్‌లో భాగంగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ సంస్థలు ఐఫోన్ 15 పై స్పెషల్ డిస్కౌంట్లు ఆఫర్ చేస్తున్నాయి. పాత ఫోన్ ఎక్స్ఛేంజీకి రూ. 9,000 వరకు బోనస్ ఇస్తున్నారు. అలాగే పలు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు కార్డుల ద్వారా కొనుగోలు చేస్తే ఐఫోన్ 15, ఐఫోన్15 ప్లస్ ఫోన్లకు రూ. 5,000 ఇన్ స్టాంట్ డిస్కౌంట్ అందిస్తున్నారు. దీంతో మొత్తం డిస్కౌంట్ కలిపి రూ. 14,000 అవుతుంది. అప్పుడు ఐఫోన్ 15 బేసిక్ మోడల్ రూ. 65,900 కే లభిస్తుంది. అయితే ఎక్స్ఛేంజీ బోనస్ మీ పాత ఫోన్ ధరను బట్టి ఉంటుంది. ఒకవేళ మీ పాత ఫోన్ కాస్ట్ రూ. 20 వేలకు మించి ఉంటే రూ. 9,000 ఎక్స్ఛేంజీ బోనస్ ఉంటుంది. అదే రూ. 15,000 ఉంటే ఎక్స్ఛేంజీ బోనస్ రూ. 6,000 గా ఉంటుంది.

# పుట్టి పెరిగిన ఊరికి సేవ చేయడం అభినందనీయం : జగదీశ్వర్‌రెడ్డి



యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్22 : తాము పుట్టి పెరిగిన సొంత ఊరు కోసం సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, రెండు కోట్ల వ్యయంతో ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనాన్ని నిర్మించిన సుమధుర ఫౌండేషన్ సేవలు అభినందనీయమని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం ఇస్కిళ్ల గ్రామంలో సుమధుర ఫౌండేషన్ ట్రస్టీ గుండా మధుసూదన్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రెండు కోట్ల వ్యయంతో నిర్మించిన ఆత్యాధునిక ప్రాథమిక పాఠశాల భవనాన్ని మంత్రి జగదీష్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జీవితంలో ఎంత ఎత్తు ఎదిగినా.. పుట్టిన ఊరు, కన్నతల్లిని మరచిపోకూడదనే పెద్దల మాటలను మధు సూదన్ కుటుంబ సభ్యులు నిజం చేశారన్నారు. కన్నతల్లితో సమానమైన సొంత గ్రామంతో అనుబంధం పేగు బంధం లాంటిదన్న మంత్రి, అలాంటి సొంత ఊరిపై ఉన్న మమకారంతో ధనార్జనే ముఖ్యం కాదని నిరూపించారని ప్రశంసించారు. సొంత గ్రామ అభివృద్ధే లక్ష్యంగా భావించి సేవా కార్యక్రమాలు చేస్తున్న సుమధుర ఫౌండేషన్ సభ్యులు అందరికీ ఆదర్శం అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్నిరంగాల్లో నబర్‌వన్ గా నిలిచిందన్నారు. ఒకప్పుడు ఆకలి కేకలతో అల్లాడిపోయిన తెలంగాణ దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా నిలిచిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి తోడుగా, మేము సైతం అంటూ సుమధుర ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం సంతోషకరమన్నారు. పుట్టిన ఊరుకు మంచి చేయాలనే ఆలోచనను ప్రతి ఒక్కరూ కలిగి ఉండి ,సామాజిక కార్యక్రమాలు నిర్వహించి పుట్టిన ఊరు రుణం తీర్చుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఎర్రబెల్లికి మద్దతుగా నిలిచిన పలు సామాజిక, వృత్తి సంఘాలు

వరంగల్,సెప్టెంబర్22 :జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని పలు సామాజిక వర్గాల వారితో పాటు వివిధ వృత్తుల వారు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకి మద్దతుగా నిలుస్తున్నారు. స్వయంగా ఆయనను కలిసి తమ మద్దతు తెలియజేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మంత్రి ఎర్రబెల్లిని వివిధ సామాజిక వర్గాల వారు, కులవృత్తుల వారు వరంగల్ జిల్లా పర్వతగిరిలోని మంత్రి నివాసంలో ప్రత్యేకంగా కలిసి తమ మద్దతు తెలిపారు. నియోజకవర్గంలోని తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సభ్యులు దయాకర్ రావుకు మద్దతుగా నిలిచారు. మంత్రిని కలిసి తమ మద్దతు ప్రకటించారు. తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన రజక సంఘం, పాలకుర్తి ఎలక్ట్రికల్ యూనియన్, రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన రెడ్డి సంఘం మంత్రి ఎర్రబెల్లికి మద్దతుగా నిలిచింది. ఆ సంఘం బాధ్యులు మంత్రి దయాకర్ రావుని పర్వతగిరిలో కలిసి తమ మద్దతు ప్రకటించారు.

# కాంగ్రెస్ లాగా హామీలివ్వడం తెలియదు

## చేసిందే చెబుతారు..చెప్పిందే చేస్తారు: గంగుల



కరీంనగర్,సెప్టెంబర్22 : ఎం కేసీఆర్ చేసేది చెప్తారు.. చెప్పింది చేస్తారని, కాంగ్రెస్ లాగా కల్లబొల్లి కబుర్లు చెప్పరని మంత్రి గంగుల కమ లాకర్ అన్నారు. ఎన్నికలు వస్తున్నాయి.. కాంగ్రెస్ పార్టీ బోగస్ హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు చూస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో కర్ఫ్యూలు, కరెంట్ కోతలు తప్ప ఏముండేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ మాయమాటలను నమ్మితే మళ్లీ గోసపడుడేనని హెచ్చరించారు. కేసీఆర్‌తోనే తెలంగాణకు శ్రీరామరక్ష , ఆయన నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని అన్నారు. ఆయన చేసేదే చెప్తారని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా చెప్పింది తప్పకుండా చేస్తారని స్పష్టం చేశారు. తెలంగాణలో అలవికాని హామీలు ఇస్తున్నారని ధ్వజమెత్తారు. మండలంలోని డబుల్ ఇండ్లు నిర్మించి పైరవీలకు తావు లేకుండా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. సొంత జాగా ఉన్న వారికి గృహలక్ష్మి పథకం కింద రూ. 3లక్షల చొప్పున ఆర్థికసాయం మంజూరు చేస్తామన్నారు. కేసీఆర్ పాలనలో పేదవారికే ప్రాధాన్యత తప్ప, పైరవీలకు ఏమాత్రం అవకాశం ఉండదని మంత్రి స్పష్టం చేశారు. మలివిడుత ఉద్యమం సందర్భంగా ఎంతో బలవంతులైన తెలంగాణ వ్యతిరేక శక్తులను ఎదుర్కొని కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని గుర్తుచేశారు.పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్న ధ్యేయంతో ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని తెలిపారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా వెరవకుండా సీఎం కేసీఆర్ అసాధ్యాలను సుసాధ్యం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టు, ఎస్సారెస్పీ రివర్స్ పంపింగ్ ఇందుకు నిదర్శనమని అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, పింఛన్లు, కల్యాణలక్ష్మి తదితర పథకాలు సంక్షేమ పాలనకు అద్దం పడుతున్నాయన్నారు.

# గురుకులాల్లో మిగిలిన సీట్లకు నే డు కౌన్సిలింగ్

హైదరాబాద్,సెప్టెంబర్22 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరంలో 5 నుంచి తొమ్మిదో తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి ఈనెల 23న ఎస్సీ బాలబాలికలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వీటీజీ సెల్-23, బీఎల్‌వీ సెల్-23లో ప్రతిభ చూపి, సీటు వచ్చి జాయిన్ కాలేని వారు, ఎస్సీ కేటగిరీలో అర్బన్, సెమీ అర్బన్, దివ్యాంగులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. విద్యార్థులు సీటు వచ్చిన కాపీ, హాల్ టికెట్, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్లతో ఈనెల 23న బాలికలు చింతకుంట గురుకుల పాఠశాలలో, బాలురు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ (అల్గునూర్)లో ఉదయం 10 గంటలకు కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించారు.

# సడలని విశాఖ ఉక్కు ఉద్యమ సంకల్పం

## వేయిరోజులు దాటినా పడని వెనకడుగు

## పార్టీలు విస్మరించినా పట్టించుకోని కార్మికలోకం



విశాఖపట్టణం,సెప్టెంబర్22 : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తే ఉత్తరాంధ్ర వెనుకబాటులోకే నెట్టబడుతుందన్న ఆందోళన క్రమంగా పెరుగుతోంది.. విశాఖ ఉక్కును రక్షించుకునే క్రమంలో కార్మిక వర్గాలు చేస్తున్న పోరాటం వేయి రోజులు దాటినా సాగుతూనే ఉంది. వారి ఉక్కు సంకల్పం అభినందనీయం. రాష్ట్రావృద్ధితో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధిలో విశాఖ స్టీల్‌ప్లాంట్ కీలక పాత్ర పోషిస్తోంది. ఉత్తరాంధ్రలో అత్యధికంగా ఉన్న గిరిజనులకు రిజర్వేషన్ల ద్వారా ఇక్కడ ఉపాధి లభిస్తోంది. దీన్ని ప్రైవేట్‌పరం చేయడమంటే దళితులు, గిరిజనులు, బిసిలు ఉపాధి కోల్పోయి సామాజిక న్యాయం హరించుకు పోతుంది. నేటికీ ప్లాంట్‌లో ఉపాధి కోసం ఎదురు చూస్తున్న 8500 మంది నిర్వాసితుల ఆశలు అడియాశలు అవుతాయి. ప్లాంట్ పూర్తి స్థాయిలో నడిస్తే మరో పాతిక వేల మందికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. దీనివల్ల ఉత్తరాంధ్ర మరింత మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చు. ఇలాంటి ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తున్నా ఏ పక్షం కూడా పార్లమెంటులో ప్రభుత్వాన్ని నిలదీయడం లేదు. ఆంధ్ర రాష్ట్రంలోనే అతి పెద్ద పరిశ్రమగా ఉండి రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఇటువంటి సంస్థను రక్షించుకోవడం ద్వారానే రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోగలం. కానీ దీనికి భిన్నంగా, చాలా విచిత్రంగా రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు వ్యవహరిస్తున్నాయి. అధికార వైసిపి మొక్కుబడిగా అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులిపేసుకుంది. కానీ రాష్ట్ర ప్రజలను సమీకరించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి కనీస ప్రయత్నం కూడా చేయడంలేదు. ప్రతిపక్ష టిడిపి రాష్ట్ర వైసిపిని విమర్శించడం తప్ప ప్లాంటును అమ్మేస్తామని తెగేసి చెప్పిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని పల్లెత్తు మాట కూడా అనడంలేదు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను అమ్మివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని... తెలుగు ప్రజలు పోరాడి...32 మంది ప్రాణ త్యాగాలతో, 16 వేల మంది రైతుల త్యాగ ఫ లంగా సాధించుకున్న ఈ ప్లాంట్‌ను రక్షించుకుని తీరతా మని...స్టీల్ ఎలాంట్ కార్మికులు, ఈ ప్రాంత ప్రజలు గత వెయ్యి రోజులుగా పోరాడుతున్నారు. అయినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు లేదు సరికదా దీనిని అమ్మడం సాధ్యం కాకపోతే మూసివేస్తామని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి బెదిరింపులకు పూనుకున్నారు. ఆలస్యం అవుతున్న కొద్దీ ప్రజలు, కార్మికులు నీరసపడిపోయి, ఉద్యమాన్ని వదిలేస్తారని నరేంద్ర మోడీ ప్రభుత్వం భావించింది. అయితే వారి అంచనాలకు భిన్నంగా రెట్టించిన ఉత్సాహంతో, పట్టుదలతో కార్మికులు తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా కూడా వీరి పోరాటానికి మద్దతు లభిస్తోంది. మన దేశంలో ఒక ప్రభుత్వ రంగ సంస్థ ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు బిజెపి ఎజెండాను అమలు చేసేవిగా వున్నాయి తప్ప ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాల, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రయోజనాల కోసం లేవనే అనుమానాలు ప్రజలకు కలుగుతున్నాయి. దేశంలోని ప్రైవేట్ రంగంతో సహా అన్ని స్టీల్ ఎ÷-లాంట్లకు సొంత ముడి సరుకులను, గనులను కేటాయించిన కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు మాత్రం సొంతగనులు కేటాయించడానికి ససేమిరా నిరాకరిస్తోంది. దీనికి తోడు ఇప్పటి వరకు తక్కువ ధర చెల్లించి ఇనుప ఖనిజాన్ని కొంటున్న ఛత్తీస్‌గఢ్ లోని ఎన్‌ఎండిసి నుండి ఇక మీదట కొనుగోలుకు అనుమతించకుండా, దూర ప్రాంతంలోని కర్ణాటక నుండి కొనుగోలు చేసుకోమని తెలిపింది. మొత్తం ప్లాంట్ విలువను తగ్గించి చూపి, కారుచౌకగా తమ కార్పొరేట్ మిత్రులకు ధారాదత్తం చేయజూస్తున్నారు. 1400 ఎకరాల స్టీల్‌ప్లాంట్ భూమిని ఇప్పటికే గంగవరం పోర్టుకు ఇచ్చేశారు. ఇప్పుడు మరలా మరింత భూమిని అమ్మేయడానికి పావులు కదుపుతున్నారు. అదానీ పోర్టుకి వెయ్యి ఎకరాల భూమిని కేటాయించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం ఒత్తిడి చేస్తున్నది. అన్ని విధాలుగా స్టీల్‌ప్లాంట్‌ను బలహీనపరిచే చర్యలకు కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పాల్పడుతోందని స్పష్టంగా తెలుస్తోంది. అదే సందర్భంలో ఈ కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాన్ని రాష్ట్రం లోని ప్రధాన మూడు రాజకీయ పార్టీలు ఎదుర్కోలేవని, అంతే కాకుండా ఈ మూడు పార్టీలు కేంద్ర బిజెపికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సహకరిస్తున్నాయని కూడా తేటతెల్లమై పోయింది. అందువల్ల పోరాడి సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడం కేవలం తెలుగు ప్రజల చైతన్యం మీదనే నేడు ఆధారపడి ఉంది. వెనుకబడ్డ ఉత్తరాంధ్ర, రాయలసీమల ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీలు ఒక ప్రహసనంగా మార్చివేసింది. ఫలితంగా ఈ తొమ్మిదేళ్ళ కాలంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి కాకపోగా మరింత వెనుకబాటులోనికే నెట్టబడింది. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టు ఊసే మరిచింది. అందువల్ల తెలుగు ప్రజలు విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అని పోరాడి సాధించుకున్న ప్లాంటును పరిరక్షించుకోవడానికి కూడా ప్రజలే ముందుకు రావాలి.

# బీఆర్‌ఎస్‌తోనే పేదలకు మేలు: ఎమ్మెల్యే



నల్లగొండ,సెప్టెంబర్22 : తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. తండాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే గ్రామాలు, పట్టణాలు, తండాల రూపురేఖలు మారాయని పేర్కొన్నారు. అభివృద్ధి పథకాలను అమలు చేయడం వల్లే ఇతర పార్టీల వారు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని, కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. వచ్చే అసెంబీ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి బీఆర్‌ఎస్‌దే గెలుపని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బీఆర్‌ఎస్‌తోనే పేదలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.సీఎం కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపారని కొనియాడారు.

# బిజెపి ఎంపికి స్పీకర్ వార్నింగ్

న్యూఢిల్లీ,సెప్టెంబర్22 : బీఎస్పీ నేత డానిష్ అలీపై బీజేపీ ఎంపీ రమేష్ బిధురి చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. లోక్‌సభలో శుక్రవారం చంద్రయాన్-3 మిషన్ సక్సెస్‌పై చర్చ సందర్భంగా కాషాయ పార్టీ ఎంపీ బీఎస్పీ సభ్యుడిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై విపక్ష సభ్యులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలను విపక్ష సభ్యులు తీవ్రంగా తప్పుపట్టారు. డానిష్ అలీని విమర్శిస్తూ ఉగ్రవాది, తార్పుడుగాడు వంటి అభ్యంతరకర పదాలను రమేష్ బిధురి ఉపయోగించడం వివాదాస్పదమైంది. మరోవైపు బీజేపీ ఎంపీ ముస్లి వ్యతిరేక వ్యాఖ్యలు చేశారని సభలో రగడ జరగడంతో స్పీకర్ స్పందించారు. సహచర సభ్యుడిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంపై స్పీకర్ ఓంబిర్లా బీజేపీ సభ్యుడు రమేష్ బిధురిని హెచ్చరించారు. ఇక బీజేపీ ఎంపీ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించారు. బీఎస్పీ ఎంపీ అలీపై బిధురి చేసిన అభ్యంతరకర వ్యాఖ్యల పట్ల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో విచారం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలను తాను వినలేదని, అయితే అవి విపక్ష సభ్యులకు ఇబ్బంది కలిగిస్తే వాటిని సభ రికార్డుల నుంచి తొలగించాలని స్పీకర్‌ను కోరారు. బీఎస్పీ ఎంపీ డానిష్ అలీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన బీజేపీ సభ్యుడిపై చర్యలు చేపట్టాలని విపక్ష సభ్యులు పట్టుపట్టారు. బిధురిపై చర్యలు తీసుకోవాలని టీఎంసీ ఎంపీ మహువ మొయిత్ర లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను డిమాండ్ చేశారు. రమేష్ బిదురిపై ఏం చర్యలు చేపడతారో వెల్లడించాలని ఆమె ట్విట్టర్ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీశారు. ముస్లింలు, ఓబీసీలను అవమా నించడం బీజేపీ సంస్కృతిలో భాగమని ఆమె ఆరోపించారు. బిధురి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత పవన్ ఖేరా విస్మయం వ్యక్తం చేశారు. బిధురిపై కఠిన చర్యలు చేపట్టాలని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ కోరారు.

# గాల్లో ఉండగా ఎమర్జెన్సీ డోర్ ఓపెన్

న్యూఢిల్లీ,సెప్టెంబర్22 : విమానంలో ఓ ప్రయాణికుడు వీరంగం సృష్టించాడు. విమానం గాల్లో ఉండగా ఎమర్జెన్సీ డోర్ తెరిచేందుకు ప్రయత్నించాడు. గాల్లోనే అత్యవసర ద్వారం తెరిచి కిందకు దూకాలనుకున్నాడు. దీంతో భయాందోళనకు గురైన ప్రయాణికులు.. సదరు వ్యక్తిని పట్టుకుని చితకబాదారు. ఈ ఘటన గౌహతి నుంచి అగర్తలా వెళ్తున్న ఇండిగో (ఎనిటతిఉనీ) విమానంలో గురువారం చోటు చేసుకుంది. బిశ్వజిత్ దేబథ్ అనే 41 ఏళ్ల వ్యక్తి గురువారం గౌహతి-అగర్తలా ఇండిగో 6ఈ-457 విమానంలో ప్రయాణించాడు. విమానం ఎక్కినప్పటి నుంచి అతని ప్రవర్తనతో ఇతర ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలిగించాడు. విమాన సిబ్బంది, తోటి ప్రయాణికులపై దాడికి యత్నించాడు. ఇక విమానం అగర్తలాలో ల్యాండ్ అవడానికి సరిగ్గా పది నిముషాల ముందు వీరంగం సృష్టించాడు. తన సీట్లో నుంచి ఒక్కసారిగా పైకి లేచి.. విమానం ఎమర్జెన్సీ డోర్ తెరవడానికి ప్రయత్నించాడు. దీంతో ప్రయాణికులందరూ భయాందోళనకు గురయ్యారు. ఇంతలో విమాన సిబ్బంది అతన్ని ఎలాగోలా అడ్డుకున్నారు. సదరు వ్యక్తి చర్యకు ఆగ్రహించిన ప్రయాణికులు అతన్ని పట్టుకుని చితకబాదారు. ఈ ఘటనకు సంబంధించిన కొన్ని వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక విమానం అగర్తలా ఎయిర్‌పోర్ట్‌లో ల్యాం డ్ కాగానే ఆ వ్యక్తిని పోలీసులకు అప్పగించారు. అయితే, సదరు ప్రయాణికుడు డిప్రెషన్‌తో బాధపడుతున్నాడని పోలీసులు వెల్లడించారు. ఎమర్జెన్సీ డోర్‌ను గాల్లో తెరిచి కిందకు దూకేయాలనుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు అతడిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.

# విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌ను మేలుకొలిపేందుకు ఇస్రో



న్యూఢిల్లీ,సెప్టెంబర్22 : చంద్రునిపై తెల్లవారుజాము కావడంతో విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌ను నిద్రాణస్థితి నుంచి మేలుకొలిపేందుకు ఇస్రో ప్రయత్నిస్తున్నది. ఒకవేళ ఇది విజయవంతమైతే ఈ ప్రయోగంలో బోనస్ లభించినట్లే. అందుకే ఈ రెండూ రీఛార్జి అవడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ల్యాండర్ విక్రమ్ ఆగస్టు 23న జాబిల్లి దక్షిణ ధ్రువంపై దిగిన సంగతి తెలిసిందే. 14 రోజులు పనిచేసేలా వీటిని రూపొందించారు. చంద్రుడిపై పగటి సమయం ముగియడంతో ఈ నెల మొదటివారంలో ల్యాండర్, రోవర్‌ను నిద్రాణ స్థితిలోకి చేర్చారు. ఆ సమయంలో అక్కడ మైనస్ 200 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఉంటాయి. ఈ నెల 20 నుంచి చంద్రుడిపై తెల్లవారుజాము మొదలయింది. పూర్తి సూర్యోదయానికి రెండ్రోజులు పడుతుంది. అయితే అత్యంత శీతల పరిస్థితులకుగురైనల్యాండర్,రోవర్..తిరిగిఏమేరకురీచార్జ్అవుతాయన్న దానిపై ఆసక్తి నెలకొన్నది.

# ఉదయనిదికి షాక్ ఇచ్చిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,సెప్టెంబర్22 : డీఎంకే నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్‌కు సుప్రీంకోర్టు షాకిచ్చింది. 'సనాతన ధర్మం' వివాదంపై దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. ఈ మేరకు ఉదయనిధికి శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఇటీవలే తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ "సనాతన ధర్మం' డెంగీ, మలేరియా లాంటిది. దాన్ని నిర్మూలించాలి' అంటూ చేసిన వ్యాఖ్యలు దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేగాయి. ఈ వ్యాఖ్యలపై పలువురు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఉదయనిధిపై చర్యలు తీసుకోవాలంటూ దేశ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు.. ఉదయనిధితోపాటు తమిళనాడు ప్రభుత్వం, సీబీఐ, తమిళనాడు పోలీసులు సహా 14 మందికి నోటీసులు జారీ చేసింది.

# కారు డ్రైవర్‌కు ఊహించని అనుభవం

న్యూఢిల్లీ,సెప్టెంబర్22 : తమిళనాడుకు చెందిన ఓ కారు డ్రైవర్‌కు ఊహించని అనుభవం ఎదురైంది. అతడి బ్యాంకు అకౌంట్లో రూ.వేలు, రూ.లక్షలు కాదు ఏకంగా రూ.వేల కోట్లు జమయ్యాయి. ఈ ఘటన చెన్నైలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పళనికి చెందిన రాజ్‌కుమార్ అనే వ్యక్తి చెన్నై కోడంబాక్కంలో స్నేహితుడి వద్ద ఉంటూ అద్దెకు కారు తిప్పుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఈనెల 9వ తేదీన మధ్యాహ్నం 3 గంటల సమయంలో రాజ్‌కుమార్ సెల్‌ఫోన్‌కు ఓ మెసేజ్ వచ్చింది. దానిని చూడగా తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ నుంచి రూ.9,000 కోట్లు తన బ్యాంకు ఖాతాలోకి జమైనట్లు ఉంది. దీంతో ఒక్కసారిగా రాజ్‌కుమార్ షాక్ అయ్యాడు. అది నిజమా, కాదా అని తెలుసుకునేందుకు ఆ ఖాతా నుంచి తన స్నేహితుడికి రూ.21వేలు పంపాడు. దీంతో తన ఖాతాలో ఇంత మొత్తం ఉన్నది నిజమేనని నిర్ధారణకు వచ్చాడు. తన బ్యాంకు ఖాతాలో ఊహించని విధంగా రూ.9 వేల కోట్లు జమకావడంతో సంబరపడ్డాడు. అయితే రాజ్‌కుమార్‌కు ఆ ఆనందం కొద్దిసేపు మాత్రమే ఉంది. కొద్దిసేపటికే పొరపాటును గుర్తించిన సదరు బ్యాంకు రాజ్‌కుమార్ ఖాతా నుంచి పూర్తి డబ్బును తిరిగి (డెబిట్) తీసేసుకుంది. అంతేకాకుండా తన స్నేహితుడికి పంపిన రూ.21వేల నగదును కూడా తిరిగి చెల్లించాలని బ్యాంకు యాజమన్యం సూచించింది. రాజ్‌కుమార్ తరఫున న్యాయవాదులు చెన్నై టీనగర్‌లోని బ్యాంకు శాఖకు వెళ్లి మాట్లాడారు. దీంతో రాజ్‌కుమార్ తన స్నేహితుడికి పంపిన రూ.21వేలు తిరిగి ఇవ్వాల్సిన పనిలేదని, వాహన రుణం ఇస్తామని బ్యాంకు వారు చెప్పినట్లు సమాచారం. ఓ కారు డ్రైవర్ బ్యాంకు ఖాతాలో ఏకంగా రూ. వేల కోట్లు జమకావడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

# పవార్ స్థాపించిన ఎన్సీపీపై ఆధిపత్య పోరు

ముంబై,సెప్టెంబర్22 : రాజకీయ కురువృద్ధుడు శరద్ పవార్ స్థాపించిన ఎన్సీపీపై ఆధిపత్య పోరు కొనసాగుతున్నది. పార్టీ సీనియర్ నేత అజిత్ పవార్ నేతృత్వంలో పార్టీ చీలిన విషయం తెలిసిందే. రెండు వర్గాలుగా విడిపోయిన ఎన్సీపీ.. అసలైన పార్టీ తమదేనంటూ ప్రకటనలు చేసుకుంటున్నాయి. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ ఇరు వర్గాలూ అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదులు చేసుకుంటున్నాయి. ఇప్పటికే అజిత్ వర్గంలోని 41 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ శరద్ నేతృత్వంలోని వర్గం స్పీకర్‌ను కోరింది. తాజాగా శరద్ వర్గంలోని ఎమ్మెల్యేలపై డిప్యూటీ సీఎం నేతృత్వంలోని ఎన్సీపీ చీలిక వర్గం ఫిర్యాదు చేసింది. వారిపై అనర్హత వేటు వేయాలని అసెంబ్లీ స్పీకర్ కార్యాలయంలో పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం. అందులో జయంత్ పాటిల్, జితేంద్ర అవధ్, రోహిత్ పవార్, రాజేశ్ తోప్, అనిల్ దేశ్‌ముఖ్, సందీప్ కే. శిర్‌సాగర్, మాన్‌సింగ్ నాయక్, ప్రజాక్తా టన్పూర్, రవీంద్ర భుసరా, బాలాసాహెబ్ పాటిల్ ఉన్నారు. కాగా, ఇరు వర్గాలు పార్టీలో ఎలాంటి చీలికలు లేవని ప్రకటించిన విషయం తెలిసిందే. పార్టీ జాతీయ నాయకుడిగా అజిత్ పవార్‌ను ఆయన వర్గం ఎన్నుకోవడంపై ఇరు వర్గాల నాయకులు అక్టోబర్ 6న ప్రత్యక్షంగా హాజరుకావాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. జూలైలో పార్టీని చీల్చిన అజిత్ పవార్.. షిండే నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంలో కలిసిన విషయం తెలిసిందే. వెంటనే ఆయన రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం కూడా చేశారు.

# ఇచ్చిన హామీలను కాంగ్రెస్ రాష్ట్రాల్లో అమలు

- తెలంగాణ ప్రజలను మోసం చేసే ఎత్తుగడలో కాంగ్రెస్
- వారి కుట్రలను తిప్పికొట్టాలన్న మంత్రి జగదీశ్ రెడ్డి



సూర్యాపేట,సెప్టెంబర్22 : కాంగ్రెస్‌వన్నీ ఉత్త హామీలేనని, ఎలాగైనా అధికారంలోకి రావాలని ఆచరణ సాధ్యంకాని వాగ్దానాలిచ్చి మోసం చేయాలని చూస్తున్నరని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. దమ్ముంటే ముందుగా వారి పాలిత రాష్ట్రాల్లో అమలు చేసి చూపించాలని మంత్రి సవాల్ విసిరారు. రాష్ట్రాన్ని దశాబ్దాల పాటు పాలించి ఏం చేయలేదని, మళ్లీ గెలిచినా చేసేదేం ఉండదని దుయ్యబట్టారు. తాయిలాల పేరిట మభ్య పెట్టాలని చూస్తున్న ఆ పార్టీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్నాయా.. లేదా.. ఇంకా ఏమైనా ప్రభుత్వం తరఫున చేయాల్సి ఉందా.. అన్నది గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. ఇటీవల హైదరాబాద్‌కు వచ్చిన కాంగ్రెస్ నాయకులు అన్నీ అబద్ధాలే మాట్లాడారని, ప్రజలను మోసం చేసేందుకు భారీ స్కెచ్ వేశారని, ఇందుకు వారిచ్చిన హామీలే నిదర్శనమన్నారు. తానొక్కటే ప్రశ్నిస్తున్నానని, దేశంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు నాలుగు ఉన్నాయని, ఇక్కడ ప్రకటించిన హామీలను ఆయా రాష్ట్రాల్లో అమలు చేసి చూపించాలన్నారు. అప్పుడే వారు చెప్పినవన్నీ నమ్ముతామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కాంగ్రెస్, బీజేపీ నాయకుల కండ్లకు కనిపించడం లేదన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం లేకుంటే, సీఎం కేసీఆర్ సీఎం కాకపోతే ఇంతటి అభివృద్ధి సాధ్యపడేదా.. అని ప్రశ్నించారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ వచ్చేదా? ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు వచ్చేదా?. రైతు బంద్, రైతు భీమా ఇచ్చేవారా..? ఒక్కసారి ఆలోచించాలని ప్రజలకు సూచించారు. ప్రజల కష్టాలు తెలిసిన ఉద్యమ నేత సీఎం కావడం వల్లే, ప్రజలు అడుగకుండానే వారి అవసరాలకు అనుగుణంగా పథకాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని మంత్రి పేర్కొన్నారు. గురుకుల పాఠశాలల్లో ఒక్కో విద్యార్థిపై ఏటా రూ.1.20 లక్షలు వెచ్చిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. కోట్లాది నిధులతో సర్కారు దవాఖానలను అభివృద్ధి చేసి, అధునాతన పరికరాలను ఏర్పాటు చేయడం వల్లే ఈ రోజు 90 శాతం జననాలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి జిల్లాకో వైద్య కళాశాల ఏర్పాటు చేసి వైద్య విద్యకు ప్రాధాన్యమిచ్చిన రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే అన్నారు. ఆపదలో ఉన్నవారు 'అన్నా అంటే నేనున్నానంటూ' అందుబాటులో ఉండి సేవచేసే అవకాశాన్ని సీఎం కేసీఆర్ తనకు కల్పించడం పూర్వజన్మ సుకృతం అన్నారు. మనకంటే ముందు పదేండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలకులకు ఇవన్నీ కనిపించలేదా..? అని ప్రశ్నించారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దిన సీఎం కేసీఆర్‌కు ప్రజలు అండగా ఉండాలని, కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

# కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల్లో సమగ్రాభివృద్ధి

**ప్రజలను గాలికి వదిలేసిన కాంగ్రెస్‌ను నమ్మితే మోసం**

**వారి మాయమాటలు నమ్మొద్దన్న మంత్రి వేముల**

నిజామాబాద్,సెప్టెంబర్22 : స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల్లో సమగ్రాభివృద్ధి జరిగిందని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి స్పష్టం చేశారు. ఆయా గ్రామాల్లో చేసే అభివృద్ధి పనులను పరిశీలించారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో సీఎం కేసీఆర్ 90 శాతం మేర అభివృద్ధి పనులు చేపట్టారని, దేశంలో ఇలా ఎక్కడా జరుగలేదని స్పష్టం చేశారు. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలను గాలికి వదిలి వేశారని గుర్తు చేశారు.మళ్లీ అధికారం కోసం కాంగ్రెస్ నాయకులు మాయ మాటలు చెబుతున్నారని, వాటిని ప్రజలు నమ్మవద్దని సూచించారు. రైతులకు మూడు గంటల కరెంటు చాలు అన్న ముష్టి కాంగ్రెస్‌ను నమ్ముకుంటారా, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను ఇచ్చే బీఆర్ఎస్‌ను నమ్ముతారా అని ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి రైతులు అంటే ఏమాత్రం పట్టింపు లేదని, వడ్లు కొనం అని, రైతులకు ఉచిత పథకాలు దండుగ అని అమిత్‌షా ప్రకటనలు చేయడం అమానుషమని ధ్వజమెత్తారు.అలాంటి పార్టీకి నమ్మొద్దని సూచించారు. రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ చేస్తున్న కృషి ఎంతో గొప్పదన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం పండుగలా మారిపోయిందని, దేశంలో వరి పండించే రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉందని వివరించారు. సీఎం కేసీఆర్ విజన్ గొప్ప నాయకుడని, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిపారని కొనియాడారు. గ్రెల పంపిణీ పేద యాదవులకు బతుకును నిలబెట్టిందని, చాలా గొప్ప పథకమని, సీఎం కేసీఆర్ వచ్చినంక భరోసా దొరికిందని చెప్పారు. సీఎం కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తేవడమేకాదు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆదరణ కోల్పోతున్న కుల వృత్తిదారులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కృషి చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణగా ఉద్ఘాటించారు. బీసీ, దళిత బంధు, కల్యాణ లక్ష్మి, గృహలక్ష్మి, మహిళల ఆరోగ్యం ఇలా.. చెప్పుకుంటూపోతే అనేక పథకాలు ఇక్కడ అమలు చేస్తున్నట్లు వివరించారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ కేసీఆర్‌ను సీఎం చేసుకోవడం మనందరి బాధ్యత అన్నారు.

# తెలంగాణలో యువతకు అన్యాయం

- తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియాగాంధీ
- యువకుల బలిదానాలను గుర్తించింది
- లీకేజీల పేరుతో ప్రశ్న పత్రాలను ప్రభుత్వం అమ్ముకుంటుంది
- ఎమ్మెల్యే సీతక్క విమర్శలు

ములుగు,సెప్టెంబర్ 22 : ములుగు జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ములుగు మండల పరిధిలోని అన్ని గ్రామాలకి సంబంధించిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. యువకుల బలిదానాలను గుర్తించి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది.. తెలంగాణ రాష్ట్రంలో యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని ఆమె పేర్కొన్నారు. లీకేజీల పేరుతో ఉద్యోగుల ప్రశ్న పత్రాలను ప్రభుత్వం అమ్ముకుంటుంది.. గల్లి గల్లికి ఒక వైన్ షాపు, ఇంటింటికి ఒక మద్యం షాపు పాలసీని రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తూ.. యువతను పక్క దారి పట్టిస్తుంది అని సీతక్క తెలిపింది. కరోనా సమయంలో కనిపించని నాయకులు, ఎన్నికలు సమీపిస్తున్న వేళ ములుగుకి దండయాత్రలుగా వస్తున్నారు అంటూ చెప్పుకొచ్చింది. ములుగు నియోజకవర్గం నా ఇల్లు, ములుగు ప్రజలు నా కుటుంబం అని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీయే.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేరుస్తాం.. రాబోయే కాలంలో ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇస్తామని ఆమె తెలిపారు. టీఆర్ఎస్ ని బీఆర్ఎస్ గా మార్చుకొని.. రాష్ట్రంతో పేరు బంధంతో పాటు పేగు బంధాన్ని కూడా కేసీఆర్ తెంచుకున్నారు.. ఓట్లప్పుడు పంచుదాం.. అధికారంలోకి రాగానే దోచుదాం అనేది ఇతర పార్టీల సిద్ధాంతం అని సీతక్క అన్నారు.

# ఎపిలో బిజెపి కొత్త పాచిక

**టిడిపి దెబ్బతింటే లాభమన్న రీతిలో వ్యూహం**

**పార్టీలో లుకలుకలతో తెలంగాణలో ఎదురీత**

విజయవాడ,సెప్టెంబర్22 : కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీకి దక్షిణాదిలో బలపడాలన్న కాంక్ష నెరవేరడం లేదు. ఉన్న కర్ణాటకలో కూడా అధికారం తుడిచిపెట్టుకుపోయింది. నాలుగు దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ బలం అంతంతమాత్రమే. దీంతో ఏపీ,తెలంగాణ రాష్ట్రాల్లో రాజకీయంగా బలం కూడా అంతంతమాత్రంగానే ఉంది. దీనికితోడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అణగదొక్కడానికి బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ లాలూచీ రాజకీయాలు నడుపుతోందని ప్రచారం ఉంది. ఏపీలో కూడా అధికార, ప్రతిపక్షాలను దెబ్బతీసి పాతుకు పోవాలని చూస్తోంది. వైసీపీ, టీడీపీలను కాదని బీజేపీకి అధికారం అప్పగించడం కాదుకదా..ఒక్కసీటయినా గెలిపిస్తారా అన్నది అనుమానమే. అయితే ఎపి విభజన తీరుపై ఎపికి అనుకూలంగా ప్రధాని మాట్లాడుతున్న తీరు ఏపీలో సానుభూతిని పొందేందుకు చేస్తున్న ప్రయత్నంగా కనిపిస్తోంది. ఎపిలో అధికారంలోకి రావాలనే దీర్ఘకాలపు వ్యూహాన్ని అమలు చేస్తోంది. మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజలు, అర్బన్ ఓటర్లు, విద్యావంతులతో పాటు, సామాన్య హిందూ ఓటర్లలో బలంగా నిలిచేందుకు ప్రణాళిక రచిస్తోంది. ఇప్పటికి బీజేపీ చాలా చిన్నపార్టీగానే గుర్తించాలి. అద్వానీ రథయాత్ర కారణంగా బీజేపీ పూర్తిస్థాయి హిందుత్వ పార్టీగా ఎదిగినా తెలంగాణ,ఎపిల్లో మాత్రం సత్తా చాటలేకపోతోంది. సాంప్రదాయక కాంగ్రెస్ ఓటు బ్యాంకుతో నిర్మితమైన వైసీపీని దెబ్బతీసి పరోక్షంగా టీడీపీని బలహీనపరచి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో కనుమరుగు చేయగలగితే దీర్ఘకాలంలో లాభపడొచ్చని బీజేపీ భావిస్తోంది. జగన్‌ను జైల్లో పెట్టి మాయించేస్తే వైసీపీ సాలిడ్ ఓట్‌బ్యాంక్ అయిన దళితులు, దళిత క్రైస్తవులు, ముస్లింలు కాంగ్రెస్ గూటికి చేరతారు తప్ప బీజేపీ వైపు రారు. టీడీపీలో రాజకీయ శూన్యత సృష్టించగలిగితే ఆ పార్టీ మద్దతుదార్లు, కార్యకర్తలు బీజేపీలో చేరిపోతాయనేది కమలం పెద్దల అంచనాగా కనిపిస్తోంది. ఎన్టీఆర్ తనయ పురంధేశ్వరిని అధ్యక్షురాలుని చేయడంలోనూ మాస్టర్ ప్లాన్ ఉందని అనిపిస్తోంది. టిడిపి దెబ్బతింటే వారంతా ఇటు బిజెపిలో చేరుతారన్న ఆలోచన కావచ్చు. అందుకే పురందేశ్వరి ద్వారా బిజెపి రాజకీయాలు నడిపిస్తోంది. అనూహ్యంగా ఇప్పుడు టిడిపి నేత చంద్రబాబు కేసుల్లో అరెస్ట్ కావడంతో దానిని క్యాష్ చేసుకునే యోచనలో ఉంది. టీడీపీ బలహీనపడితే తమకు లాభిస్తుందన్న యోచనలో ఆ పార్టీ ఉంది. ఇకపోతే తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమంటూ జాతీయ, రాష్ట్ర నాయకులు కుండబద్దలు కొడుతున్నా, కొద్ది రోజులుగా పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మాత్రం కేడర్‌ను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. సీనియర్ నేతల మధ్య ఉన్న విభేదాలు బహిర్గతం అవుతుండడంతో.. ఇది ఎక్కడకు దారితీస్తుందోనని వారిలో బెంగ పట్టుకుంది. జిట్టా బాలకృష్ణారెడ్డి, పార్టీ ఉపాధ్యక్షుడిగానూ పనిచేసిన యెన్నెం శ్రీనివాసరెడ్డి సస్పెన్షన్ వ్యవహారం కూడా పార్టీ కేడర్‌లో చర్చనీయాంశమైంది. వేటు అనంతరం వీరు బీజేపీ నాయకత్వంపై విమర్శలు చేశారు. వాటిని నాయకత్వం తిప్పికొట్టలేదన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. సినీ నటి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి.. తాజాగా సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు మాత్రం మరింత చర్చనీయాంశమైంది. తమ తీరును తప్పుబడుతూ, మాజీ మంత్రి ఈటల రాజేందర్ వైఖరిని విమర్శిస్తూ ఇటీవల కొందరు సీనియర్లు నిర్వహించిన రహస్య భేటీపై బీజేపీ జాతీయ నాయకత్వం ఆరా తీసింది. ఇతర పార్టీల నాయకులను ఆకర్షించడం పక్కనబెడితే ఉన్నవారిని బీజేపీ కాపాడుకోలేక పోతోందనే వాదనకు బలం చేకూరుస్తూ ఎన్నికల వేళ ఆ పార్టీకి మరో షాక్ తగలనుంది. అధికార ప్రతినిధి, మాజీ హోం మంత్రి దేవేందర్‌గౌడ్ తనయుడు వీరేందర్‌గౌడ్ బీజేపీకి రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ నేత మధుయాష్కీతో కలిసి ఆయన ఢిల్లీ వెళ్లారు. కాంగ్రెస్ పెద్దలను కలిసేందుకే వీరేందర్ వెళ్లారని సన్నిహితులు చెబుతున్నారు.

# త్వరలోనే వేతనాలు పెంచపోతున్నాం

- అంగన్‌వాడీలు సమ్మె విరమించాలి
- అంగన్‌వాడీల రెగ్యులరైజేషన్ కు కేంద్రం అడ్డంకి
- మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్



హైదరాబాద్,సెప్టెంబర్22 : తమ డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్రంలో 11 రోజులుగా అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది ఆందోళన బాట పట్టిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ స్పందించారు. అంగన్‌వాడీల సమస్యలపై చర్చలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అంగన్?వాడీ కేంద్రాలకు తాళాలు వేసి సమ్మెకు దిగడం సరికాదని అన్నారు. పరిస్థితి అర్థం చేసుకుని సమ్మె విరమించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం రాష్ట్ర సర్కార్ ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచిస్తుందని సత్యవతి రాథోడ్ వివరించారు. అంగన్‌వాడీల సమస్యలను కేంద్ర ప్రభుత్వంతో చర్చించేందుకు.. మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి దిల్లీకి వెళ్తున్నారని సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. ఉద్యోగుల రెగ్యులరైజేషన్ రాష్ట్రం పరిధిలో లేదన్నారు. పీఆర్సీ ద్వారా అంగన్‌వాడీల జీతాలు మరింత పెరుగుతాయని.. విధులు బహిష్కరించి సమ్మె చేయాల్సిన అవసరం లేదని తెలిపారు. శాంతియుతంగా వారి డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేస్తే బాగుంటుందని సత్యవతి సూచించారు. రాష్ట్రంలోని 3,989 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను.. ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్?గ్రేడ్ చేశామని సత్యవతి రాథోడ్ గుర్తు చేశారు. అందులో పని చేసే సిబ్బంది పదవీ విరమణ వయసును 65 ఏళ్లకు పెంచామని అన్నారు. ఉద్యోగ విరమణ చేసే అంగన్‌వాడీ టీచర్లకు రూ.లక్ష.. మినీ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్?లకు రూ.50,000 ప్రత్యేక ఆర్థికసాయం అందిస్తున్నట్లు చెప్పారు. పీఆర్సీ కూడా వర్తింపజేసి అంగన్‌వాడీ టీచర్ల వేతనం రూ.10,500 నుంచి రూ.13,650కు.. మినీ అంగన్‌వాడీ టీచర్ల వేతనం రూ.6,000 నుంచి రూ.7,800లకు పెంచిన ఘనత కేసీఆర్ సర్కార్?దని వివరించారు. రూ.13,650లో.. కేంద్ర వాటా కేవలం రూ.4200 మాత్రమేనని.. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోం దనే విషయం ఉద్యోగులు గమనించాలని సత్యవతి రాథోడ్ సూచించారు. అంగన్‌వాడీల రెగ్యులరైజేషన్ కేంద్రంతో ముడిపడి ఉంది. "అంగన్‌వాడీల రెగ్యులర్ అనేది సాధ్యం కాదు. 9 లక్షల మంది ఉద్యోగులకు పీఆర్సీ ఇచ్చాం. సమ్మె విరమించాలని అంగన్‌వాడీలకు విజ్ఞప్తి చేస్తున్నా. త్వరలో అంగన్?వాడీల వేతనాలు పెరగబోతున్నాయి. ఉద్యోగుల పీఆర్సీతో అంగన్‌వాడీల వేతనాలు కూడా పెరుగుతాయి. ప్రతి నెల 14న జీతాలు ఇచ్చే ఏర్పాటు చేశాం. పొరుగు రాష్ట్రాల్లో ఉన్న జీతాలు కూడా అంగన్‌వాడీలు పరిశీలించాలి.

అంగన్‌వాడీలకు అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రమే ఎక్కువ వేతనం ఇస్తోంది. ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇస్తే పరిశీలిస్తారు. ఇకనైనా అంగన్‌వాడీలు సమ్మె విరమించాలని సూచించారు. మరోవైపు సమస్యల పరిష్కారానికై పోరుబాట పట్టిన అంగన్‌వాడీ సిబ్బంది నిరసనలు కొనసాగిస్తూనే ఉన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ధర్నాలు చేపట్టారు. పోలీసులు కట్టడి చేసే క్రమంలో పలుచోట్ల స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం ఉద్ధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

prajamantalau daily pages (23-09)(4 pages)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 9/23/2023 5:24 AM Page 4



# కులగణనపై రాజకీయ తిరకాసు

జనగణన చేస్తే ఓబీసీల జనగణన చేయాల్సి ఉంటుందని భావించినందువల్లే బిజెపి ప్రభుత్వం కుల జనగణనను వ్యతిరేకిస్తోందని దేశ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కులం ఆధారంగా జనగణన వల్ల సామాజిక, రాజకీయ భావోద్వేగాలు చెలరేగుతాయని కొందరు సామాజిక శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు. కులగణన చేయాలన్న డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది. దీనికితోడు మహిళా బిల్లులో రిజర్వేషన్ల కోసం విమర్శలు పెరిగాయి. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికల లోపు జనగణన చేయడం సాధ్యమయ్యే అవకాశాలు కనపడడం లేదు. భారత రిజిస్ట్రార్ జనరల్ మాటిమాటికీ జనగణనను వాయిదా వేస్తూ రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు లేఖలు రాస్తున్నారు. కేంద్రం కూడా ఈ ఏడాది బడ్జెట్‌లో జనగణనకు కేటాయించిన నిధులను భారీగా తగ్గించి ఇప్పట్లో జనగణన చేసే ఉద్దేశం లేదని పరోక్షంగా ప్రకటించింది. బహుశా తమకు రాజకీయంగా ప్రయోజనం ఉంటుందని భావించడం వల్లనే కుల జనగణన జరగాలని ఇటీవల ఇండియా కూటమి డిమాండ్ చేసింది. 1931లో జరిగిన కుల ఆధారిత జనగణనలో దేశంలో 52 శాతం ఓబీసీలు ఉన్నారని తేలింది. మండల్ కమిషన్ కూడా ఇదే శాతాన్ని నిర్ధారించింది. అప్పటి నుంచీ ఓబీసీలను లెక్కించే జనగణన దేశంలో జరగనే లేదు. దళితులు, ఆదివాసీల లెక్కతేలినా ఓబీసీలకు సంబంధించి జాతీయ స్థాయి డేటా ఎక్కడా లేదు. కుల జనగణన జరిగితే దేశంలో ముఖ్యంగా బిహార్, యూపీ వంటి రాష్ట్రాల్లో సామాజిక న్యాయ రాజకీయాలకు తావిచ్చినట్లవుతుంది. వారి ఆర్థిక, విద్యాపరమైన సామాజిక వెనుకబాటుతనం, వివిధ రాష్ట్రాల్లో వారి జనాభా, న్యాయవ్యవస్థ, విద్యారంగం, వివిధ ప్రభుత్వ సంస్థల్లో వారి వాటా గురించి చర్చ జరుగుతుంది. ఇప్పటికే బిహార్‌లో జనతాదళ్ (యునైటెడ్), రాష్ట్రీయ జనతాదళ్ ప్రభుత్వం కుల ఆధారిత సర్వేను నిర్వహించింది. దీని వల్ల అణగారిన వర్గాలకు ప్రయోజనం జరుగుతుందని బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ అన్నారు. ఈ సర్వేను పాట్నా హైకోర్టు కూడా సమర్థించింది. నిజానికి మోదీ ప్రభుత్వం జమిలి ఎన్నికలపై దృష్టి సారించిందని కొద్ది రోజులుగా ఉధృత ప్రచారం జరుగుతూ వచ్చింది. జమిలి ఎన్నికల గురించి అందరూ ఆలోచిస్తున్న వేళ మోదీ కేబినెట్ మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల ఎజెండాలో ప్రస్తావించకుండా మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి సమావేశాలు ప్రారంభమయ్యే వరకూ రహస్యంగా ఉంచి సమావేశాల రెండో రోజు అనుబంధ జాబితాలో చేర్చింది. బిల్లుపై అందరి ఏకాభిప్రాయం కావాలనుకుంటున్న మోదీ ప్రభుత్వం కనీసం అఖిలపక్ష సమావేశంలోనైనా ఆ బిల్లు గురించి ఎందుకు ప్రస్తావించలేదు. మహిళా రిజర్వేషన్ తెర ముందుకు వచ్చిన ప్రతిసారీ ఓబీసీల రిజర్వేషన్‌పై చర్చ తీవ్రతరమవుతుందని తెలిసినప్పటికీ మోదీ ప్రభుత్వం ఈ చర్చను పెద్దగా పట్టించుకోవడం లేదని అర్థమవుతోంది. 1996లో దేవెగౌడ ప్రభుత్వ హయాంలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు అణగారిన మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కావాలని ఓబీసీ నేతలు డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో మాదిరే వెనుకబడిన కులాలకు చెందిన మహిళలకు చట్టసభల్లో కూడా రిజర్వేషన్ కల్పించాలని అప్పుడు బిజెపి నేత ఉమాభారతి డిమాండ్ చేశారు. వెనుకబడిన వర్గాల మహిళలే అత్యధికంగా కష్టాల పాలవుతున్నారని గుర్తు చేశారు. ఈ బిల్లుపై దేవెగౌడ ప్రభుత్వం శరద్ పవార్, మమతా బెనర్జీ ప్రభృతులతో ఏర్పాటు చేసిన సెలెక్ట్ కమిటీ కూడా ఎస్సీ, ఎస్టీలతో పాటు ఓబీసీలకు కూడా చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరింది. వాజపేయి హయాంలో కూడా ఓబీసీ నేతలు ములాయం సింగ్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్‌లు మహిళా రిజర్వేషన్ బిల్లు వల్ల కేవలం అగ్రవర్ణాల మహిళలకే ప్రయోజనం జరుగుతుందని వాదించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఓబీసీలకు సంబంధించి చర్చను మరోసారి రేకెత్తించే అవకాశాలున్నాయి. దీని వల్ల ప్రతిపక్ష కూటమిలో చీలిక తేవాలన్నదీ కూడా మోదీ ప్రభుత్వ ఉద్దేశం కావచ్చు. మమతా బెనర్జీ వంటి నేతలు కుల జనగణనను అంగీకరించడం లేదు. కుల జనగణనను అడ్డుకోవడానికి మోదీ ప్రభుత్వం ఇప్పటికే రోహిణీ కమిషన్ నివేదికను ఒక అస్త్రంగా వాడుకోవాలని నిర్ణయించినట్లు కనపడుతోంది. ఓబీసీల్లో అత్యంత వెనుకబడిన వర్గాలను బిజెపి తమ వైపునకు ఇప్పటికే తిప్పుకునేందుకు ఉత్తరాదిన చేసిన ప్రయత్నాలు విజయవంతం అయ్యాయి. ఓబీసీల్లో అత్యంత వెనుక బడిన వర్గాలకు న్యాయం జరగలేదని, రిజర్వేషన్లు కేవలం 10 ఓబీసీ వర్గాలకే ప్రయోజనం చేకూర్చాయని, 983 ఓబీసీ వర్గాలకు సున్నా నుంచి మూడు శాతం మేరకే ప్రయోజనం దక్కిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రోహిణీ కమిషన్ నివేదిక ప్రతిపాదన ప్రకారం ఓబీసీల ఉపవర్గీకరణ జరిగితే అత్యంత వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయడం ద్వారా వారిలో తమ బలం మరింత పెంచుకోవచ్చునని బిజెపి భావిస్తోంది. మోదీ ప్రభుత్వం జనగణన చేసినప్పటికీ కుల ఆధారిత జనగణన చేసే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. దేశంలోని 95 కోట్ల మంది ఓటర్లలో దాదాపు 46 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారని, పురుషుల కంటే ఎక్కువగా ఓటింగ్‌లో మహిళలే పాల్గొన్నారని గణాంక వివరాలు చెబుతున్నాయి. అందుకే మహిళా బిల్లుకోసం బిజెపి ఆరాట పడుతోందన్న విమర్శలు ఉన్నాయి.

# మానసిక శాస్త్ర పితామహుడు సిగ్మండ్ ఫ్రాయిడ్

## సెప్టెంబర్ 23... ఫ్రాయిడ్ వర్ధంతి

ఆధునిక విజ్ఞానమనే మహా భవనానికి మూల స్తంభాలలో ఒకరు సిగ్మండ్ ఫ్రాయిడ్. వైద్య శాస్త్రానికి, వైద్య శాస్త్రజ్ఞులకు, మానసిక శాస్త్రజ్ఞులకు, మానసి క శాస్త్రాధ్యాపకులకు, తాత్వికు లకు విజ్ఞాన ప్రదాత. జగమం తా సెక్స్ మయంగా చూసిన ఫ్రాయిడ్ ఒక శతాబ్దం పాటు ప్రపంచంలో ఎన్నో రంగాల్ని ప్రభావితం చేశాడు. ఐన్ స్టీన్, మార్క్స్, డార్విన్ కోవలో ఫ్రాయిడ్ ను చేర్చిన సందర్భా లు లేకపోలేదు. తన సుదీర్ఘ జీవితంలో అనేక వ్యతిరేక పరిస్థితుల్ని, కష్టాల్ని, దారిద్ర్యా న్ని, వాటివల్ల కలిగే నైరాశ్యాన్నీ ఎదుర్కొన్నా, తన అన్వేషణను మాత్రం దీక్షగా కొనసాగించి, మనకు మానసిక విశ్లేషణా పద్ధతి (్రాంఎష్ట్రశీ ాఖ్రిశ్రీఎంఱం), స్వప్నాల అర్థాల ఆవిష్కరణ లాంటి విషయాలను అందించిన మహా మనీషి ఫ్రాయిడ్.

ఎన్నో విజ్ఞాన గ్రంథాల, ఇతర వ్యాసాల, పరిశోధనల ఆధారం గా రచించలే కాక, విశేషంగా పర్యటిస్తూ, ఉపన్యాసాలు ఇస్తూ, చర్చా సదస్సులలో పాల్గొంటూ మానవ జాతికి జాగృతం చేసే చైతన్య వంతమైన జీవితం గడిపాడు.



వైద్య శాస్త్రానికి, ప్రత్యేకించి మానసిక విశ్లేషణా పద్ధతికి ఆద్యుడయిన సిగ్మండ్ ఫ్రాయిడ్ జీవితం మానసిక వైద్యులకు మార్గ దర్శకం. మనిషి మనస్సు లో 'అ చేతనం' (అన్ కాన్షియస్ నెస్) అనేది ఉంటుంది. అది మన ప్రవర్తనను మనకు తెలియ కుండానే ప్రభావితం చేస్తుంది' అన్న ఫ్రాయిడ్ విశ్లేషణ.. మనస్తత్వ విశ్లేషణలో తారక మంత్రమైంది. సిగ్మండ్ ఫ్రాయిడ్ 1856, మే 6న జెకోస్లోవేకియాలోని ఫ్రీబెర్గ్‌లో జన్మించాడు. 1860లో వారి కుటుంబ మంతా వియన్నాకు తరలి పోయింది. పేదరికం లోనూ కష్టపడి చదివి గ్రీస్, లాటిన్, గణితం, ప్రకృతి శాస్త్రా లు, చరిత్రలను ఒంట పట్టించు కున్న ఫ్రాయిడ్.. 1873లో వియన్నా విశ్వ విద్యాలయంలో వైద్య శాస్త్రంలో చేరాడు. నాటికి అదే వైద్య శాస్త్రంలో ప్రపంచ రాజధాని. వియన్నా యూనివర్సిటీలో 1881లో ఫ్రాయిడ్ మెడిసిన్ డిగ్రీ పుచ్చు కున్నాడు.

వియన్నా జనరల్ ఆస్పత్రిలోనే పనిచేశాడు. తరువాత 1883 నుంచీ నరాలపై దృష్టి పెట్టి అధ్యయ నం చేస్తూ నిపుణుడుగా తేలాడు. పారిస్ లో అప్పటికే జీమార్టిన్ చార్కాట్ సుప్రసిద్ధ డుగా వున్నాడు. ఫ్రాయిడ్ 1885లో చార్కాట్ వద్ద అధ్యయనం చేశాడు. (1885–1886) తరువాత మెదడుపై ప్రత్యేక పరిశీలన మొదలు పెట్టి, రచనకు పూను కున్నాడు. ఫ్రాయిడ్ యిష్ట పడిందీ, అసలు చికిత్సగా నమ్మిందీ మనో విశ్లేషణ (సైకో ఎనాలసిస్). దీనివల్ల ఆయన పేరు, ప్రపంచ ఖ్యాతి వచ్చా యి. కొత్తపేర్లు ప్రచారంలోకి తేవడంలో, ఉపమానాలు వాడడంలో, గ్రీక్ రోమన్ గాథల నుండి ఉదాహరణల స్వీకరించ డంలో ఫ్రాయిడ్ దిట్ట. 30వ యేట నరాల జబ్బులను కుదిర్చే డాక్టర్ గా జీవితాన్ని ఆరంభించిన ఫ్రాయిడ్ అనువా దాలు, పుస్తక సమీక్షలు చేసేవాడు. విద్యుత్ చికిత్స, హిప్నాసిస్ (మోహనిద్ర) చికిత్సలు క్రమంగా విరమించి, కొత్త సిద్ధాంతంతో, సరికొత్త పదజాలంతో ఫ్రాయిడ్ తన ప్రాక్టీసు అవతారాన్నే మార్చేశాడు. ఆయనను ప్రపంచం గుర్తించింది. నరాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఫ్రాయిడ్ తన తొలి రచన 1891లో వెలువరించాడు.

నరాల విషయంలో అది గొప్ప గ్రంథంగా పేరొందింది. 1883లో నరాల పరిశీలన ఆరంభించిన ఫ్రాయిడ్ 1897 వరకూ అందులో నిమగ్నుడయ్యాడు. ఫ్రాయిడ్ కొత్తగా వైద్యం ప్రాక్టీసు చేస్తున్న రోజులలో ఎలక్ట్రో థెరపీ వుండేది. "స్టడీస్ ఇన్ హిస్టీరియా" అనే రచనలో ఫ్రాయిడ్ "ఎలక్ట్రో థెరపీ" గురించి ప్రస్తావించాడు. ఫ్రాయిడ్ సెక్స్ సిద్ధాంతాలు ప్రపంచాన్ని బాగా ఆకర్షిం చాయి. గనేరియా, సిఫిలిస్ వంటి లక్షణాలు దృష్టిలో పెట్టుకొని ఫ్రాయిడ్ తన సెక్స్ సిద్ధాంతంలో వివరణ యిచ్చా డు. క్రమేణా "సైకో ఎనాలసిస్", అనే ఫ్రాయిడ్ సిద్ధాంతం పుంజుకున్నది. హిస్టీరియా, కలలు, కోర్కెల్ని అణచు కోవడం, చిన్న తనంలో సెక్స్, అచేతనం అనేవాటిని ఫ్రాయిడ్ ప్రచారంలోకి తెచ్చాడు. ఇరవ య్యో శతాబ్దం ఆరంభంలోనే ఫ్రాయిడ్ తన సిద్ధాంత రచనలు లోకానికి చాటాడు. దీని ఆచరణకు ఉపక్రమించిన వారు సైకో ఎనాలసిస్ ను ఒక ఉద్యమంగా స్వీకరించారు. ఎదురు చెప్పడానికి భయ పడ్డారు. ఫ్రాయిడ్ పలుకుబడి అలా వుండేది.

మానసిక రుగ్మతులకు సరైన చికిత్స చేయడానికి దోహద పడే క్లినికల్ న్యూరాలజీకి సంబంధించి చాలా రకాల అధ్యయనం చేసిన ఫ్రాయిడ్.. న్యూరాలజీ, మెదడు పని చేసే విధానం గురించి అనేక పరిశోధక పత్రాలు ప్రచురిం చారు. "సైకో అనాలసిస్" అన్న పదం వాడిందీ, ఆ అంశం ఒక సబ్జెక్టుగా అభివృద్ధి చేసిందీ ఫ్రాయిడ్. సైకో అనాలసిస్‌ను ఫ్రాయిడ్ ఒక థెరపీగా ప్రతిపా దిస్తూ వ్యాసాలు రాశాడు. నరాల జబ్బుకు లైంగిక సంబంధమైన మూలం వున్నద ని, సెక్స్ కారణాలుగా జబ్బులు వస్తాయని అనేక ఉపమా నాలు, కథలు, గ్రీకు గాథలు ఉదహరించి, విస్తారంగా వివరించాడు. "సైకో ఎనాల సిస్". అంటే "మనో విశ్లేషణ" ప్రపంచ ఉద్యమంగా వ్యాపించి, సంఘాలు వెలిశాయి. రోగిని మాట్లాడనిచ్చి, అతని పదాల లో అర్థాన్ని గూఢార్థాన్ని సంకేతాలను విప్పి చెప్పడం



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

"సైకో ఎనాలసిస్ చికిత్స". ఈ విద్యలో ఫ్రాయిడ్ ఆరితేరిన వాడు. హిస్టీరియా అంటే ఏమిటి, అణచివేతకు అర్థం ఎలా చెప్పాలి, కలలు వాటి స్వభావం, చిన్నప్పటి సెక్స్ ప్రవృత్తి, అచేతనం బలం గురించి ఫ్రాయిడ్ చెప్పినవి ఆకర్షణీయంగా అంటుకు పోయాయి.

సైకో ఎనాలసిస్ రంగంలో ఫ్రాయిడ్ సిద్ధాంతాలు ప్రచారంలో పెట్టాడానికి యూంగ్ యాడ్లర్ కు తోడు, కార్ల్ అబ్రహం, విల్ హెల్మ్ స్టెకల్ వంటివారు బాగా కృషిచేశారు. ఫ్రాయిడ్ అనంతరం కారన్ హార్నే, హారీస్టాక్ సల్లివన్, ఎరిక్ ఫ్రాంలు యీ రంగంలో నిలిచి పనిచేశారు. ఫ్రాయిడ్ మూలా ధారం అవ్యక్త మనస్సు. అదే వ్యక్తుల్ని కదిలించి, నడిపించి, మాట్లాడిస్తుంది. అంటే మానవుడిని అవ్యక్త మనస్సు నిర్దేశిస్తుంది. మానవుడి ప్రవర్తన గురించి "ది సైకోపాథాలజీ ఆఫ్ ఎవ్విరిడే లైఫ్" లో ఫ్రాయిడ్ వివరించాడు. మెదడు పనితీరుపై అనేక పరిశోధనలు చేసి, ఆస్ట్రియా, జర్మనీ, ఫ్రాన్స్ లలో జీవించిన ఫ్రాయిడ్, తన చివరి రోజులలో హిట్లర్ నాజీ నియంతృత్వ ధోరణుల వల్ల ఇంగ్లాండ్ వెళ్ళి అక్కడే గడిపి కేన్సర్ తో 1939, సెప్టెంబరు 23న కన్ను మూశారు. "ది ఫ్యూచర్ ఆఫ్ ఇల్యూజన్" లో ఫ్రాయిడ్ మత విమర్శ చేశాడు. మతాన్ని ఆద్యంతాలు వ్యతిరే కించి, మతం అనేది ఒక భ్రమ అనీ,

అయితే ఓదార్పు యిచ్చే విషయంగా అది పరిణ మించిందనీ ఫ్రాయిడ్ అన్నాడు. మతం నుండి బయట పడిన వారు, స్వేచ్ఛగా సంపూర్ణ జీవనం సాగించగలరని కూడా ఫ్రాయిడ్ చెప్పాడు. దీనితో మతస్తులు ఆయనపై విరుచుకు పడ్డారు.

సనాతన మత నమ్మకాలు గల కుటుం బంలో పుట్టిన ఫ్రాయిడ్ తనకు నాస్తికుడుగా పేర్కొన్నాడు. కాని జీవితమంతా యూదుగానే వున్నాడు. ఇరవయ్యో శతాబ్దంలో మానసిక ప్రపంచం లోని అంశాల గురించి శోధించడానికి ఫ్రాయిడ్ చేసిన పరిశోధనలే మూలంగా ప్రచార మొందాయి.

ఫ్రాయిడ్ పరిశోధనలు విభిన్న రంగాలపై, ప్రాంతాలపై ప్రసరించాయి. సాహిత్య కళా రంగాలపై సైతం ఫ్రాయిడ్ ఆలోచనల ప్రభావం ఉంది.

# మాదిగ యువతీ, యువకులను పారిశ్రామిక వేత్తలుగా 'మిక్కీ' తీర్చి దిద్దాలి

## రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్

హైదరాబాద సెప్టెంబర్ 21 (ప్రజా మంటలు) : నిరుద్యోగ మాదిగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి మాదిగ ఇండస్ట్రియల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ( మిక్కీ ) ఎదగాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ ఆకాంక్షించారు. రెడ్ హిల్స్ లోని ఫిక్కి కార్యాలయంలో జరిగిన మిక్కీ విస్తృత స్థాయి ప్రతినిధుల సమావేశంలో వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ మాదిగ యువతీ, యువకులకు గొప్ప వ్యాపార వ్యక్తులుగా తీర్చిదిద్దేం దుకు మిక్కీ కృషి చేయాలని, మిక్కీ ఆధ్వర్యంలో మాదిగ యువతీ, యువకులు, విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, ఆ అవకాశాన్ని మిక్కి కల్పించాలని, మిక్కీ ఆధ్వర్యంలో ఆసుపత్రులు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను స్థాపించి పలువురికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడం పట్ల వినోద్ కుమార్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ




కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మిక్కీ అధ్యక్షులు విప్లవ్ గాంధీ, ఫౌండర్ సభ్యులు మహేష్, మిక్కి రాష్ట్ర నాయకులు చైతన్య, ఉమాపతి, అభిలాష్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




' ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

–ఎడిటర్

# మిడత సాయం



ఒక అడవిలో కుందేలు, జింక, దుప్పి మూడింటికి బాగా స్నేహం కుదిరింది. రోజు ఆహారం సంపాదించుకుని కలిసి కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేసేవి. తమకు దొరికిన ఆహారాన్ని కలసి పంచుకుని తినేవి. ఒక రోజు అడవిలో కూరగాయల సంత జరుగుతోందని తెలియడంతో మూడు సంతకు బయలుదేరాయి. అటుగా వెళుతున్న నక్కకి హుషారుగా వెళుతున్న కుందేలు జింక, దుప్పి కనిపించడంతో ఎప్పటి నుండో ఒకేసారి వాటి మాంసం తినా లనే కోరికను తీర్చుకోవాలని అనుకుని వాటిని ఎలాగైనా మచ్చిక చేసుకోవా లని ఓ పథకం వేసింది. వాటితో మంచిగా మాటలు కలిపి తన ఇంటికి తీసు కెళ్ళాలనుకుంది నక్క . అనుకున్న వెంటనే వాటితో"ఏమిటో విశేషం! ముగ్గురు కలిసి ఎక్కడికో బయలు దేరి నట్టున్నారు" అంటూ మాటలు కలి పింది. నక్కను చూడగానే భయపడ్డాయి. కుందేలు, జింక, దుప్పి. అది గమనించిన నక్క"అరే మీరు భయపడవలసిన పనిలేదు. మీరనుకున్నట్టుఇప్పుడు నేను మాంసాహారిని కాను. మీలాగే శాఖాహారిని. మా అమ్మ ఓ ఏడాది పాటు మాంసం ముట్టు కూడ దని వ్రతం చేస్తోంది. ఇపుడు నేను కూడా మీ మిత్రుడినే "నమ్మ పలికింది నక్క. ఆ మాటకి ఊపిరి పీల్చుకున్న దుప్పి "ఏమి లేదు మిత్రమా! కూరగా యల సంతకు వెళు తున్నాం"అని అంది. "అవునా? సరే మీకు అభ్యంతరం లేక పోతే నేను వస్తాను" అని ఇంకా నమ్మపలకింది నక్క. "ఇందులో మాకు అభ్యం తరం ఏముంది. నీవు కూరగాయల సంతకు వస్తానంటే. పైగా శాఖాహారివి అంటున్నావు. అందరం కలిసి మనకు నచ్చిన కూరగాయలు తీసుకుందాం"చెప్పుకొచ్చింది జింక." సరే! వెళ్ళే దారిలో మా ఇంటికి వెళ్ళి నా ఆధిత్యాన్ని స్వీకదించాలి మరి. తాజా గా పచ్చి గడ్డి, చిరు ధాన్యాలు తిని క్యారెట్ రసం తాగి సంతకు వెళ్దాం. మీకు అభ్యంతరం లేదం టేనే సుమా" అమాయకత్వాన్ని నటిస్తూ అన్నది నక్క. "నీవు ఇంత అభిమానం తో చెపుతుంటే కాదంటామా అలాగే మిత్రమా. ఎలాగో సంతలో ఆలస్యం అవుతుంది. కాస్త కడుపుకి తిన్నట్టు ఉంటుంది" అంది కుందేలు. అందరూ కలిసి నక్క ఇంటికి వెళ్ళాయి. ఇదంతా గమనించిన ఓ మిడత, నక్క ఏదో జిత్తుల మారి పన్నాగం పన్నిందని, వాటిని అనుసరించి నక్క ఇంటి అటక పై వాలి చూడ సాగింది. ఇంటిలోకి వచ్చిన మూడు జంతువులతో "తలుపు వేసి వస్తాను. మిత్రులారా! ఎవరైనా మీరు భుజించేది చూస్తే దిష్టి తగులుతుంది"అంటూ తలుపు వేసింది. నక్క నుండి ఏదో ప్రమాదం వాటిల్లుతోంది గ్రహించిన మిడత, వెంటనే కుందేలు, జింక, దుప్పి చెవిలో తప్పించుకనే ఉపాయం చెప్పింది. నక్క ఏ మాత్రం ఆలస్యం చేయకుండా మూడింటిని ఆరగించడా నికి సిద్ధపడింది. ఇంతలో హఠాత్తుగాజింక, దుప్పి క్రింద పడి గిల, గిల కొట్టు కోవడం మొదలు పెట్టాయి. వెంటనే కుందేలు" అయ్యయ్యో! నక్క మిత్రమావాటి రెండింటికి మూర్ఛ వ్యాధి ఉంది. నువ్వు తొందరగా రెండు ఇనుప చువ్వలు తెచ్చి వాటి చేతిలో పెడితే కాని అవి బ్రతకవు."అని కంగారుగా అంది. ఏం జరుగుతుందో అర్థం గాని నక్కకు మూర్ఛ వ్యాధితో చనిపోయిన వీటిని తింటే తనకు ఆ వ్యాధి వస్తుందని భయపడి, కుందేలు చెప్పినట్టుగానే రెండు ఇనుప చువ్వలు తెచ్చి జింక, దుప్పి చేతిలో పెట్టగానే అవి గబుక్కున లేచి ఆ ఇనుప చువ్వలతో నక్క తల పై బాదాయి. కుందేలు వెంటనే తలుపు తీసి సిద్ధంగా ఉంది. తలపై బాదడంతో "చచ్చానురా దేవుడో" అంటూ నక్క గట్టిగా మూలుగుతూ కుప్ప కూలింది. నక్క క్రింద పడగానే మూడు జంతు వులు బయటకొచ్చి తలుపు వేసి గడియ పెట్టాయి. తమని అనుసరిస్తూ వస్తున్న మిడతకు ఆ జిత్తులమారి నక్కనుండి కాపాడడానికి సాయం చేసినం దుకు కృతజ్ఞతలు తెలియచేసాయి. అక్కడ నుండి సంతకు వెళ్ళి తమకు కావల్సిన కూరగాయలు తీసుకుని కబుర్లు చెప్పుకుంటూ ఎవరింటికి వాళ్ళు వెళ్లిపోయాయి కుందేలు, జింక, దుప్పి. నమ్మించి మోసం చేయాలనుకున్న తనకి తగిన శాస్తి జరిగిందని ఇంకె ప్పుడూ ఎవరిని మోసం చేయకూడదని కష్టపడి, నిజాయితిగా ఆహారం సంపాదించుకోవాలని నిర్ణయించుకుంది నక్క. తనలా మోసం చేసే వారొకరుంటే ,ఉపా యంతో సాయం చేసే మిడతలాంటి వారొకరుంటారని గ్రహించి కష్టపడి పనిచేసుకుని ఆహారం సంపాదించు కుంటూ బుద్ధిగా మెలగ సాగింది నక్క.

కయ్యూరు బాలసుబ్రమణ్యం
9441791239

# బోగ శ్రావణి కవితను విమర్శించడం సరికాదు

## బీఆర్ఎస్ ను విమర్శిస్తే ఊరుకోము

## - కౌన్సిలర్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్



జగిత్యాల సెప్టెంబర్ 21 (ప్రజా మంటలు) : రాజకీయ భవిష్యత్, రాజకీయ ఓనమాలు నేర్పిన బీ ఆర్ఎస్ పార్టీ లో ఎదిగి, అవినీతి మరకలతో పార్టీకి రాజీనామా చేసిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బొగ శ్రావణి, జాతీయ స్థాయి నాయకురాలు, భారాస ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను విమర్శించడం ఆమె మూరత్వానికి నిదర్శనమని, అవకాశవా దంతో పార్టీని వీడి, రోజుకో లప్రకటన చేయడం తగదని, పార్టీని విమర్శిస్తే ఊరుకొనేది లేదని కౌన్సిలర్లు అడువాల జ్యోతి లక్ష్మణ్ విలేఖరుల సమావేశంలో విమర్శించారు. ఈరోజు విమర్శిస్తున్న కవితక్క, ఎమ్మెల్యే సంజయ్ దయతోనే నువ్వు మున్సిపల్ చైర్ పర్సన్ పదవిని పొందావని, అంతకు ముందు జగిత్యాల ప్రజలకు నీకూ ఎలానాటి సంబంధం లేదని, నువ్వెవరో కుడా తెలియదని, మున్సిపాల్ గెట్ కుడా చూసిన దాఖలాలు లేవు నీకూ ఆపదవి కట్టబెట్టింది భారాస పార్టీనే అని ఆమె అన్నారు. గ్రామ స్థాయిలోని నీవు, కవితమ్మను గురించి మాట్లాడే స్థాయి ఉందా, నువ్వెంత, నీ స్థాయి ఎంతో తెలుసుకోవాలని, తండ్రి లాంటి వాడు అని ఎమ్మెల్యేను పొగిడిన నువ్వు పులకేశి అని మాట్లాడుతున్నావ్.. మీ తండ్రిని పులకేశి అనే పిలుస్తావా, ఇదేనా నీ పార్టీ మర్యాద, సంస్కారం అని జ్యోతి లక్ష్మణ్ ప్రశ్నించారు. కౌన్సిలర్ గా గెలిచే సత్తా నీలేని నీవు, చిల్లర రాజకీయాలు మానుకో లేదంటే, నేను రాజీనామా చేస్తా నా వార్డులో గెలలిచి చూపించుమని జ్యోతి సవాల్ విసిరారు. మూడేళ్ళ పాలనలో అవినీతి తప్ప నువ్వు చేసింది ఏమి లేదని, అవినీతి, స్కామ్ లు ఎక్కడ బయటకు వస్తాయనని ముందే గ్రహించి పదవికి రాజీనామా చేసి బయటకు వెళ్ళిన నీవు, అంతకు మించి చేసింది ఏముందని ప్రశ్నించారు. మీ మూడేళ్ళ అవినీతి పాలనలో 10 మంది కమిషనర్ లు మారారు, కవితమ్మ ఈడీ విచారణ గురించి మాట్లాడావ్. ఆ అర్హత నీకుందా? మహిళా అని ఆలోచించకుండా, ఉదయం నుంచి రాత్రి 10 గంటల వరకు ఈడీ అధికారుల విచారణకు సహకరించి, కడిగిన ముత్యంలా కవితమ్మ బయటకీ వచ్చింది, లేడీ సింగం లా...గుర్తు పెట్టుకోమనీ హెచ్చరించారు. అనవసరమైన, నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న నీవు, కవితక్కకు భేషరాతుగా క్షమాపణ చెప్పాలని కౌన్సిలర్ అడువాల జ్యోతి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ పత్రికా సమావేశంలో దాసరి లావణ్య, కూతూరి పద్మ, కోలిగాని ప్రేమలత, కచ్చులత, కస్తూరి శ్రీమంజరి పాల్గొన్నారు.

prajamantalau daily pages (23-09)f_times of varha main (13-2).qxd 9/22/2023 11:51 PM Page 4



## విలీన గ్రామాల ప్రభుత్వ పథకాల ఇబ్బందుల గూర్చి మున్సిపల్ కౌన్సిలర్లచే ఎమ్మెల్యే వినతి



**జగిత్యాల సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** పట్టణంలో కలిసిన విలీన గ్రామాలకు సంబంధించి మహిళా సంఘాల రుణాలు పావుల వడ్డీ చెల్లింపు ఆసరా కళ్యాణ లక్ష్మి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమ్మలు సమస్యల గురించి విలీన గ్రామాల మున్సిపల్ కౌన్సిలర్లు శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు వినతి పత్రం అందజేశారు. పురపాలక సంఘం కార్యాలయంలో ఇన్చార్జి మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జగిత్యాల మున్సిపల్ అత్యవసర సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ లు స్పందించి వారి సమస్యను ఆసాంతం విని మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్సీ ఎల్. రమణ మాట్లాడుతూ....జగిత్యాల పట్టణంలో యాభై రోడ్డులో విస్తరణకు టిడిఆర్ వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు ప్రజలకు, యజమానులకు అవగాహన కల్పించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. దేశ చరిత్రలోనే ఎక్కడ లేని విధంగా ఈ టిడిఆర్ను జగిత్యాలతో పాటు హైదరాబాదులో విక్రయించుకునే అవకాశం కల్పించబడిందని రోడ్డు విస్తరణలో నష్టపోతున్న వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడు తూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం హరితహారం కార్యక్రమాన్ని చేపట్టిందని ఇందుకోసం బడ్జెట్లో 10 శాతం నిధులను కూడా హరితహారం కు కేటాయించిందని పేర్కొన్నారు. హరితహారం కార్యక్రమం లో భాగంగా కోఆర్డినేటర్లను వెంటనే నియమించి హరితహారం కార్యక్రమం సజావుగా సాగే విధంగా చూడాలన్నారు. అలాగే పట్టణంలోనీ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, బిల్లుల విషయంలో ఆలస్యం చేయవద్దని సూచించారు. అలాగే నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అనిల్, డి ఈ రాజేశ్వర్, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల లక్ష్యాలను పకడ్బందీగా చేపట్టాలి

**అదనపు కలెక్టర్ బి.ఎస్. లత**



**జగిత్యాల సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల లక్ష్యాలను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల సముదాయాల భవనంలోని సమావేశ మందిరంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలైన రైతు బంధు, రైతు భీమ, రుణ మాఫీ, దళిత బంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సి.యం. రిలీఫ్ ఫండ్, తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి, బి.సి., మైనారిటి లబ్దిదారు వివరాలను, వారికి ఇప్పటి వరకు మంజూరైన నగదుకు సంబంధించిన వివరాల నివేదికను తమకు సమర్పించాలని ఆమె తెలిపారు. మత్స్య శాఖ ద్వారా ఇంతవరకు అర్హులైన లబ్దిదారులకు 2014 నుండి 2023 వరకు ఏమేమి బెనిఫిట్స్ ఇచ్చారు, లబ్దిదారులకు అందించిన ఆర్థిక సహాయం వివరాలు రెండు రోజుల్లోగా తమకు రిపోర్టు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మరియు పాఠశాలలో మౌళిక వసతుల కల్పన గురించి, గ్రామ పంచాయతి భవనాలు, రోడ్లు, మురికి కాల్వలు మొదలగు వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రగతి నివేదికలు తయారు చేయుటకు గాను, వివిధ అభివృద్ధి పథకాల క్రింద మంజూరు అయిన నిధులు మరియు లబ్దిదారుల పూర్తి సమాచారం 2 రోజులలో సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వి. పూర్ణచంద్ర రావు, రెవిన్యూ డివిజన్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పై దాడిని ఖండిస్తున్నాం

**పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే రిమాండ్ చేయాలి**

**బుగ్గారం జి.పి. నిధుల దుర్వినియోగంపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

**రైతు జనసమితి రాష్ట్ర అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి**



**బుగ్గారం సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో గత బుధవారం సీనియర్ జర్నలిస్టు చుక్క గంగారెడ్డి పై జరిగిన భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని రైతు జనసమితి రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ జనసమితి కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జ్ కంతి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తన బృందంతో కలిసి బుగ్గారంలోని సీనియర్ జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి ని పరామర్శించారు. గత బుధవారం గంగారెడ్డి పై జరిగిన భౌతిక దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు గ్రామస్తులతో ఆయన తగు విచారణ జరిపారు. అనంతరం బస్టాండ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం దగ్గర విలేఖరులతో మాట్లాడారు. సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి పై జరిగిన దాడిపై పోలీస్ అధికారులు వెంటనే హత్యాయత్నం కేసు నమోదు చేసి నిందితులైన సర్పంచ్ భర్త మూల శ్రీనివాస్ గౌడ్, అతని అనుచరుడు గంగారాజం లను అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని ఆయన డిమాండ్ చేశారు. గత నాలుగేండ్లు గా న్యాయ పోరాటం జరుగుతున్న బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పై ఉన్నతాధికారులతో పాటు, మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రతేక శ్రద్ధతో "శ్వేత పత్రం" విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. తెలంగాణ జనసమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట శంకర్, యువజన సమితి జిల్లా అధ్యక్షులు కంతి రమేష్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి తరుణ్, నాయకులు అంతడుపుల గంగారాం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల సందర్శన చేసిన గణేష్ దీక్షస్వాములు



**జగిత్యాల సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** శ్రీ లక్ష్మీ గణేష్ మందిరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఈరోజు దీక్షా స్వాములతో 9 దేవాలయాల సందర్శన కార్యక్రమం చేపట్టారు. అయ్యప్ప దేవాలయం, సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం, కోదండ రామస్వామి దేవాలయం, బ్రహ్మంగారి దేవాలయం, లోకమాత పోచమ్మ తల్లి దేవాలయం, వాసవి మాత ఆలయం, భక్త మార్కండేయ దేవాలయం, శిరిడి సాయిబాబా దేవాలయం, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, ఈ తొమ్మిది ఆలయాలను దీక్షా స్వాములు ఆలయ నిర్వహకులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనాటి కార్యక్రమంలో కోటగిరి శ్రవణ్ కుమార్, జిల్లా ప్రభాకర్ ,యాదగిరి మారుతీ రావు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వెంటనే పునరుద్దరించాలి

**తనయుని పొలిటికల్ ప్రమోషన్ మీద ఉన్న ఆసక్తి ఫ్యాక్టరీ పునరుద్ధరణలో లేదు**






**కోరుట్ల రూరల్ 22 (ప్రజామంటలు):** ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణలో బిఆర్ఎస్, బీజేపీ రెండు విఫలం అయ్యాయి. ఎనిమిదో నిరసన పాదయాత్రలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతు భరోసా పథకం అమలు అవుతుంది, కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడం మన అందరి బాధ్యత అన్నారు జువ్వాడి నర్సింగరావు. ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం ఏఎన్ఐ చెప్పిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కాంగ్రెస్ తోనే ప్రజాస్వామ్య మరియు సామాజిక తెలంగాణ సాధ్యం - జువ్వాడి బ్రదర్స్**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ కర్మాగారం మూసివేసి నేటికి ఎనిమిది సంవత్సరాలు అవుతుందని దీనికి నిరసనగా రైతులు మరియు ఫ్యాక్టరీ ఉద్యోగుల కార్మికుల పక్షాన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు నిలబడి షుగర్ ఫ్యాక్టరీ వెంటనే తెరిపించాలని డిమాండ్ చేస్తూ అయిలాపూర్ గ్రామం నుంచి యూసుఫ్ నగర్ మీదుగా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వరకు సుమారుగా ఏడు కిలోమీటర్లు పెద్ద ఎత్తున ఎనిమిదో నిరసన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జువ్వాడి బ్రదర్స్ వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,సీఎం కేసీఆర్ ఎన్నికలలో లబ్ది పొందేందుకు ఇటీవల అమలు చేస్తున్న పలు పథకాల లాగానే మన చక్కెర ఫ్యాక్టరీ కూడా పునరుద్ధరణ చేసేలా చెయ్యాలని ప్రార్థించిన అనంతరం పాదయాత్ర మొదలుపెట్టారు.. పాదయాత్ర చేస్తూ అన్ని వర్గాల ప్రజల కష్టాలను తెలుసుకుంటూ, భరోసా ఇస్తూ తెలంగాణ తల్లి సోనియాగాంధీ తుక్కుగూడ కాంగ్రెస్ విజయభేరిలో ప్రకటించిన అమలుకు సాధ్యం అయ్యేటటువంటి ఆరు గ్యారంటీల స్కీంలో ఉన్న మహాలక్ష్మి,రైతు భరోసా, చేయూత, యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు,గృహ జ్యోతి సంక్షేమపథకాలను వివరిస్తూ ముందుకు సాగడం జరిగింది.. పాదయాత్ర పొడవునా యువతి యువకులు,రైతులు,వ్యవసాయ కూలీలను కలవడం జరిగింది. పాదయాత్ర పూర్తి చేసుకుని ఫ్యాక్టరీ ముందర నిరసనలో జువ్వాడి బ్రదర్స్ మాట్లాడుతూ బంగారు తెలంగాణ అంటే వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన చక్కెర ఫ్యాక్టరీ మూసి వేయడమా? బిఆర్ఎస్ పార్టీ అధికారంలో రావడం రైతులకు శాపంలా మారిందని,నడుస్తున్న ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని మూసివేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వందని మరి ముఖ్యంగా కోరుట్ల ఎమ్మెల్యేది అని అన్నారు.ఎన్నికల సమయంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని కచ్చితంగా తెరిపిస్తానని హామీ ఇచ్చి ఓట్లు దండుకుని నేడు ఇచ్చిన హామీని నెరవేర్చని అసమర్ధ ఎమ్మెల్యేగా చరిత్రలో కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మిగిలిపోయారు అని అన్నారు.. కోరుట్ల ఎమ్మెల్యేకు కమిషన్ల కలెక్షన్ల మీద ఉన్న శ్రద్ధ, మరియు తనయుడు సంజయ్ పొలిటికల్ ప్రమోషన్ మీద ఉన్న ఆసక్తిలో ఒక్క శాతం కూడా ఫ్యాక్టరీ పునరుద్ధరణ మీద లేదనే విషయం ప్రజలకు, రైతులకు అర్థం అయిందని అన్నారు..గతంలో ఇక్కడి నుండి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన కల్వకుంట్ల కవిత కూడా షుగర్ ఫ్యాక్టరీని 100 రోజుల్లో తెరిపిస్తానని మాట ఇచ్చి నెరవేర్చక పోవడంతో ఈ ప్రాంత రైతులు తదుపరి ఎంపీ ఎన్నికల్లో కవితకు తగిన బుద్ధి చెప్పారనే విషయాన్ని మరవద్దని, రాబోయే ఎన్నికల్లో కోరుట్ల ఎమ్మెల్యేను చెరుకు రైతులు,నిరుద్యోగ యువత, వ్యవసాయ కూలీలు సంయుక్తంగా కలిసి రాజకీయంగా సమాధి చేయడం కోసం కంకణం కట్టుకున్నరాని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు అన్ని రకాలుగా న్యాయం జరిగిందని, భవిష్యత్తులో రైతులకు న్యాయం చేసేది ఒక కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. మరి ముఖ్యంగా మొన్న కాంగ్రెస్ విజయ భేరిలో సోనియా గాంధీ ప్రకటించిన రైతు భరోసా పథకంలో ఉన్న రైతుకు ఏటా ఎకరానికి రూ. 15 వేల రూపాయలు,కౌలు రైతుకు కుడా వర్తింపు, రైతు కూలీలకు ఏటా రూ 12 వేలు,వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ అదనంగా ఇవ్వనుందని అన్నారు. రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బిఆర్ఎస్ అసమర్థ పాలన వల్ల మూతబడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని సాక్షాత్తు రాహుల్ గాంధీ తెలిపిన విషయాన్ని మరియు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కోరుట్ల నియోజకవర్గనికి వచ్చిన కాంగ్రెస్ అధ్యక్షులు ఎంపీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల్లోపు ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేస్తామని చెప్పిన హామీలను మీ అందరికీ మరొకసారి గుర్తు చేస్తున్నామని అన్నారు. రైతులు, రైతు మద్దతు దారులు అన్ని వర్గాల ప్రజలు యువత అంతా కలిసి కాంగ్రెస్ కు పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్ శ్రేణులు నిరసనగా సీఎం కేసీఆర్, నిజామాబాద్ ఎంపీ బీజేపీ ధర్మపురి అరవింద్, అసమర్థ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ ఎనిమిదో నిరసన పాదయాత్రలో కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి అయిలాపూర్ రైతు నాయకులు పులి రెడ్డి, కుర్మా తిరుపతి రెడ్డి, ముస్కు గంగిరెడ్డి, ముక్కెర రాజేందర్, రాజేష్. తోట్ల మహేష్. మారుపక సుమన్. చిలివేరి వంశీ, గణేష్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మెట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజిరెడ్డి, మెట్ పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, చిట్టా పూర్ సర్పంచ్ సాయి, వెంపెట్ ఉప సర్పంచ్ ప్రవీణ్. రాజంధర్ రెడ్డి, రాజారెడ్డి, బుచ్చి రెడ్డి, జగిత్యాల జిల్లా సేవ దళ్ అధ్యక్షుడు అందే మారుతి, యువజన కాంగ్రెస్ మెట్ పల్లి మండల అధ్యక్షుడు సురేదర్ రెడ్డి, మల్లాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పోతూ శేఖర్, భూమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గృహాలక్ష్మి పథకంకు అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు చేయాలి

**అందె స్వామి, నాగెల్లి లక్ష్మారెడ్డి**



**చిగురుమామిడి సెప్టెబర్ 22 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలంలోని గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారితో పాటు అర్హులైన ప్రతిఒక్కరికి ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్ లో విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్వామి, లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు దఫాలుగా అధికారంలో వచ్చినప్పటికీ మండలంలో ఒక్కరికి కూడా ఇండ్లు మంజూరు చేయలేదని ఒక్క చిన్న ముల్కనూర్ లో కొంత మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించినా ఇంకా అనేక మందికి ఇండ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఊసే లేకుండా పోయి కొత్తగా ఇండ్ల స్థలం ఉన్న వారికి గృహాలక్ష్మి పథకం కింద ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని,దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు చెప్పడంతో ఇండ్లు లేని పేదలు ఆగమేగలమీద మండల పరిషత్ కార్యాలయం చుట్టూ తిరిగి దరఖాస్తు చేసుకున్నారని ఇప్పటి వరకు ఇండ్లు మంజూరు చేయలేదని, ఇండ్లు మంజూరు చేయడంలో పారదర్శకత పాటించాలని ఒక్క అధికార పార్టీ కార్యకర్తలకే ఇండ్లు మంజూరు అవుతాయని గ్రామాల్లో ప్రచారం జరుగుతోందని ప్రజల్లో అపోహలు తొలగిపోవాలంటే అర్హులైన పేదలకు గృహాలక్ష్మి పథకం కింద ఇండ్లు మంజూరు కోసం గ్రామాల వారిగా గ్రామ సభలు నిర్వహించి అసలైన లబ్దిదారులను ఎంపిక చేయాలని లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అర్హులందరితో కలిసి పోరాటం నిర్వహిస్తామని స్వామి, లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి నాయకులు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రభుత్వ జిల్లా, మండల పరిషత్ స్వీపర్ల దీక్షలు




**జగిత్యాల సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలో స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరవధిక రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గత 62 రోజులుగా నిరవధిక రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 30, 40 సం. రాలుగా పనిచేస్తున్న ప్రభుత్వం పాఠశాల స్వీపర్లను రెగ్యులర్ చేయాలని. కనీస వేతనం 26 వేలు చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం సీపర్లను రెగ్యులరైజ్ చేసి అందుకోవాలని కోరారు.

## కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ రూపకల్పన..



**జగిత్యాల సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగే సప్తమ దుర్గశరాన్నవరాత్రోత్సవాలలో భాగంగా వేదబ్రహ్మణుల సమక్షంలో శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక చే అమ్మవారి విగ్రహ రూపకల్పనకు అంకురార్పణ చేశారు. అనంతరం శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక మాట్లాడుతూ కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో 15- 10-2023 నుండి 23-10-2023 వరకు సప్తమ దుర్గశరన్నవారాత్రోత్సవలు అష్టలక్ష్మి దేవాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా జరగనున్నాయని అమ్మవారు ప్రతి రోజుకొక రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందుల రాధాకృష్ణ, వేద పండితులు, మాతలు కనకదుర్గ సేవా సమితి కమిటీ సభ్యులు, కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత చిత్ర పటాలకు పాలాభిషేకం



**కోరుట్ల సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపి, పార్లమెంట్లో ప్రవేశపెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నేడు కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి కెసిఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చిత్ర పటాలకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు బి.అర్.ఎస్ పార్టీ మహిళ ప్రజా ప్రతినిధులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ ప్రభుత్వం చొరవ కారణంగానే బిల్లుకు మోక్షం లభించింది. ఈ బిల్లు ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలవుతాయి. మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు బీఆర్ఎస్ అలుపెరుగని పోరాట ఫలితమే పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టడం. బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపితే ఆకాశంలో సగం, భూమిలో సగం, అధికారంలో సగం అనే నినాదం అమలుకానుంది. రెండు దశాబ్దాలకు పైగా పెండింగ్లో ఉన్న బిల్లును ప్రవేశపెట్టడం సంతోషంగా వుంది. మహిళా బిల్లు కేబినెట్లో ఆమోదం పొందడం దేశానికే గర్వకారణం. ఈ బిల్లుతో మహిళలు కూడా రాజకీయ రంగంలో ముందుండి, దేశాభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్ వైస్ ఎంపీపీ చీటి స్వరూప మార్కెట్ కమిటీ చైర్మన్ గుడ్ల లక్ష్మి కౌన్సిలర్లు బలిజ పద్మ, బట్టు రాధిక యాటం పద్మ మరియు కోఆప్షన్ సభ్యురాలు రెంజర్ల కళ్యాణి, మహిళ సంఘాల నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** ముత్తారం గణేష్ నవరాత్రి వేడుకలలో భాగంగా 5 వ, రోజు వినాయక మండపం వద్ద కుంకు మార్చన పూజా కార్యక్రమాన్ని మహిళల ఒతా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన దైవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏకదంతుని దయతో ప్రజలందరూ, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలతో విలసిల్లాలని పూజారి అంజయ్య శాస్త్రి దీవించారు.

prajamantalau daily pages (23-09)f_times of varha main (13-2).qxd 9/22/2023 11:51 PM Page 5



# పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా 'సిఎంఆర్ఎఫ్'

### హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీలోకి కొనసాగుతున్న చేరికల పరంపర

### అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

### ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



**హుస్నాబాద్ సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** హుస్నాబాద్ మండలం బంజేరుపల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నుండి 15 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ లో చేరుతున్నట్లు యువకులు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దినదిన అభివృద్ధి చెందిందని, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని అని అన్నారు. అనంతరం హుస్నాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 7 మంది లబ్ధిదారులకు రూ. 2 లక్షల 28 వేల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. పేద ప్రజలు అనారోగ్యంనికి గురైనప్పుడు వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో మందికి ఉ పయోగ పడుతుందని ఎమ్మెల్యే సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లకావత్ మానస బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వావిలాల పల్లె దవఖాన ఎన్క్వాస్ గుర్తింపు

### హర్షం వ్యక్తం చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. లలిత దేవి



**జమ్మికుంట సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో (పల్లె దవాఖాన) జాతీయ వైద్య బృందం గత నెల ఆగస్టు 18వ తేదీన పర్యటించారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, పాటి స్తున్న నాణ్యత ప్రమాణాలు, మందులనిల్వ, రికార్డుల నిర్వహణ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల (మలేరియా టిబి లెప్రసి ఎన్ సి డి) అమలు తీరును, గర్భిణుల నమోదు, వారికి అందిస్తున్న చికిత్స, ఓపీ సేవలు, ఐసీడీఎస్, గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో గ్రామంలో అవగాహన కార్య క్రమాల నిర్వహణ, అత్యవసర సేవలు వంటి అంశా లను పరిశీలించారు. రోగులతో కూడా స్వయంగా మాట్లాడి సిబ్బంది అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వారి అధ్యయనంలో జమ్మికుంట ఆరోగ్య సంరక్షణ (పల్లె దవాఖాన )కేంద్రానికి 100 మార్కులకు గాను 90 మార్కులు రావడంతో ఎన్క్వాస్ గుర్తింపు అందించారు. జమ్మికుంట ఆరోగ్య సంరక్షణ కేంద్రం (పల్లె దవాఖాన) ఎన్క్వాస్ కు సెలెక్ట్ కావడం పట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి. హర్షం వ్యక్తం చేస్తూ దీంట్లో ముఖ్య భూమిక పోషించిన స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి పొనగంటి శ్రీలత గారిని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు ని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సన జవేరియా గారిని జమ్మికుంట ఆరోగ్య సంరక్షణ కేంద్రం (పల్లె దవాఖాన) డాక్టర్ మహోన్నత పటేల్, డిపిఓ తులసి రవీందర్ గారిని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ రామనాథం క్వాలిటీ మేనేజర్ సాగర్ సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ, స్వరూప, సదానందం, అనిల్ కుమార్ మరియు టిబి సూపర్వైజర్ దేవేందర్ రెడ్డి, ఎన్ సి డి స్టాఫ్ నర్స్ స్వప్న ఆరోగ్య శాఖ సిబ్బంది మంజుల, రజిత, నరేందర్ ఆశా కార్యకర్తలను అభినందించారు.

## ట్రాఫిక్ నిబంధనలు మరవద్దు

### ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్ రాజు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, క్షణిక తొందరలో విలువైన ప్రాణాలను రిస్కులో పెట్టవద్దని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీసీ జి.శంకర్ రాజు సూచించారు. శుక్రవారం నల్లకుంట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ వివేకానంద డిగ్రీ కాలేజీలో నిర్వహించిన ట్రాఫిక్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.... జీవితం ఎంతో విలువైనదని, మన కోసం ఎదురు చూసే ఫ్యామిలీ మెంబర్స్ ను దృష్టిలో పెట్టుకొని, షార్ట్ కట్స్ లో కాకుండా, నిదానంగా రోడ్లపై ప్రయాణించాలని కోరారు. రాంగ్ రూట్ లో వెళ్ళవద్దని, సెల్ ఫోన్ డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్, రెడ్ సిగ్నల్ లైట్స్ దాటి వెళ్ళడం లాంటివి చేయకూడదని హితవు పలికారు. రోడ్లపై అతివేగం పనికిరాదని, డ్రంక్ ఆండ్ డ్రైవ్ చేయకూడదన్నారు. మైనర్లకు వెహికిల్స్ ఇవ్వవద్దని, ఇది చట్టరీత్యా నేరమన్నారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఏసీపీ జి. శంకర్ రాజు తన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా స్టూడెంట్స్ కు వివరించారు. కార్యక్రమంలో వివేకానంద డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్. జి. సుకన్య, ఎన్.సీ.సీ. ప్రొగ్రామ్ ఆఫీసర్ జేసీ బాబు, కాలేజీ స్టూడెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద పూజలు నిర్వహించిన ఎంఎల్సీ కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** శుక్రవారం జమ్మికుంట మండలంలోని నగరం, నాగారం, పాపక్కపల్లి, వెంకటేశ్వర్లపల్లి, బిజిగిరి షరీఫ్, కోరపల్లి, విలాసాగర్ తో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మండప నిర్వహకులకు ఐదు వేల రూపాయల చొప్పున చందాను ఇస్తూ వారికి నేను ఉన్నాను అంటూ భరోసా కల్పిస్తూ మండలంలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ పాడి కౌశిక్ రెడ్డి.

## మట్టి గణపతి విగ్రహాన్ని ఆవిష్కరించిన విద్యార్థిని ప్రోత్సహించిన జేఎస్ఆర్



**అక్కన్నపేట సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** అక్కన్న పేట మండలం మోత్కులపల్లి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో మడక ఓంకార్ 8 వ తరగతి విద్యార్థి మట్టి గణపతి విగ్రహన్ని ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దిన యువకున్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి శాలువ తో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, గణ పతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గొల్లపల్లి వీరాచారి, ఉపాధ్యక్షులు మడక రవి కుమార్, మండల నాయకులు గొర్ల శ్రీనివాస్, వడ్లూరి చంద్రమౌళి, అర్కాల బాలకృష్ణ పాలజు, రవీందర్ బీజేపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు యువత పాల్గొన్నారు.

## భోలక్ పూర్‌లో ఘనంగా గణేశ నిమజ్జన వేడుకలు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** భోలక్ పూర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శుక్రవారం గణేశ్ నిమజ్జన ఉత్సవ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. ఐదు రోజుల పాటు పూజలు అందుకున్న గణేశుడి వద్ద పెట్టిన లడ్డు వేలం పాట నిర్వహించగా, లడ్డూను దక్కించుకునేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్లు పోటీ పడ్డారు. చివరికి రూ 4,300 హెచ్చు వేలం పాట పాడిన బుజ్జి ప్రసాద్ అనే టీచర్ వినాయకుడి లడ్డును దక్కించుకున్నారు. చిన్నారులు ఈ సందర్భంగా సంప్రదాయ బద్ధమైన దుస్తులు ధరించి, ఉట్టి కొట్టి సంబరాల్లో పాల్గొన్నారు. ప్రత్యేక వాహనంలో స్కూల్ నుంచి ఆటపాటలతో టాంక్ బండ్ వద్దకు వెళ్ళి హుస్సేన్ సాగర్ లో గణేశుడి నిమజ్జనం చేశారు. ఈసందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు మాట్లాడుతూ.... స్కూల్ లో ప్రతి పండుగను నిర్వహిస్తూ, చిన్నారులకు పండుగల ప్రత్యేకత, వాటి విశిష్టత, సంస్కృతి సంప్రదాయాలను వివరిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, స్టూడెంట్స్, పేరెంట్స్ పాల్గొన్నారు.

## ఆసరా పింఛన్ లబ్దిదార్లకు గుర్తింపు కార్డుల పంపిణీ.. ఆత్మీయ సమ్మేళనం

### నా తనయుడు సంజయ్ ని ఆశీర్వదించండి

### ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలం లోనీ గ్రామాలు ఇబ్రహీంపట్నం, అమ్మక పేట, కేశపూర్, కోజన్ కొత్తూరు, గ్రామాలు ఇబ్రహీంపట్నం నందు అన్ని గ్రామాల పింఛన్ లబ్ధిదారులకు గుర్తింపు కార్డుల పంపిణీ చేయడం జరిగింది, వర్ష కొండ, కోమటి కొండాపూర్, డబ్బా, ఎర్రపూర్, గ్రామాల పింఛన్ లబ్ధిదారులకు వర్ష కొండ గ్రామంలో పెన్షన్ గుర్తింపు కార్డులు ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఇవ్వడం జరిగింది, అన్ని గ్రామాలకు చెందిన ఆసరా పింఛన్ లబ్ధిదారులతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గారు మరియు కోరుట్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా. కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరియు డా.సంజయ్ మాట్లాడుతూ%%. బీఆర్ఎస్ పార్టీ మన ఇంటి పార్టీ అని అందుకే ప్రజలందరికి ఏ బాధ లేకుండా ఉండాలని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకం అందిస్తూ అందరికి అండగా ఉంటుందని అన్నారు. ప్రతి గ్రామంలో ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి , సాది ముబారక్, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీ బందు, సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయనిధి వంటి గొప్ప పథకాల ద్వారా సాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని అన్నారు. దురదృష్టవశాత్తు రైతు మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షలు ఇచ్చి ఆదుకుంటున్నామన్నారు. గతంలో ఎవరైన అనారోగ్యంతో అప్పుల పలు అయితే ప్రభుత్వాలు ఆదుకోలేవు కానీ మన కేసీఆర్ గొప్ప మనసుతో మనందరికీ అండగా ఉంటున్నార న్నారు. ప్రతిఒక్కరు డా. సంజయ్ ని కేసీఆర్ ని ఆశీర్వదించాలని మరింత అభివృద్ధి మరిన్ని మంచి పనులు చేసే బాధ్యత మాది అని, మంది మాటలు నమ్మితే మోసపోతం. మల్ల గోస పడుతాం. కావున కారు గుర్తును ఆశీర్వదించాలని ఎమ్మెల్యే లబ్దిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్ రావు, జడ్పిటిసి, సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు, పింఛన్ లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు



**జమ్మికుంట సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** జమ్మికుంట మండలం పాపక్కపల్లి గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకులు సాకర్ మాన్ వెంకటేష్, అంబిరు తిరుపతి, సాకర్ మాన్ తిరుపతి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్, గ్రామ సర్పంచ్ ఖాట్మండు మహేందర్ టిఆర్ఎస్ నాయకులు అడ్డూరి భుజంగ రావ్, బండారి కొమురయ్య, లవన్ కుమార్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘు గణేష్ వద్ద కుంకుమార్చన

### పాల్గొన్న డా. భోగ శ్రావణి



**రాయికల్ సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం వారి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, జిల్లా కార్యవర్గ సభ్యులు తోగిట లక్ష్మీనారాయణ , సామల్ల సతీష్, మహిళా మోర్చా మండల కార్యవర్గ సభ్యురాలు సామల్ల అంజలి, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సింగని సతీష్, తోగిటి గోపి, మరియు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, ఉపాధ్యక్షులు సిరిపురం రఘు, యువజన సంఘం అధ్యక్షుడు అడేపు నరసయ్య, బిజెపి సీనియర్ నాయకులు మామిడాల లక్ష్మీనారాయణ మరియు పద్మశాలి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక పై దాడి అమానుషం

### జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి కి ఏది జరిగినా "బాదినేని రాజేందరే బాధ్యుడు"

### బాద్యులందరినీ వెంటనే అరెస్ట్ చేయాలి

### కాల్ డేటా తీయండి - పోలీస్ అధికారికి సుదర్శన్ సూచన

### సాన చంద్రయ్య అన్యాయంగా "కోరుట్ల లాకప్ డెత్" కు గురయ్యాడు

### మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవ చూపాలి

### లేనిచో "ఛలో బుగ్గారం కు" పిలుపు



**బుగ్గారం సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా సీనియర్ జర్నలిస్ట్, ప్రజా ఉద్యమ కారుడు, ప్రశ్నించే గొంతుక చుక్క గంగారెడ్డి కి ఏది జరిగినా బుగ్గారం జడ్పీటిసి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బాదినేని రాజేందర్, అతని అనుచరులే బాధ్యత వహించాలని దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్ అన్నారు. జగిత్యాల జిల్లా బుగ్గారంలో బాధిత జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి ని, ఆయన కుటుంబాన్ని శుక్రవారం సుదర్శన్ తో పాటు ప్రజా, హక్కుల సంఘాల నాయకులు పరామర్శించారు. బుధవారం ఆయనపై జరిగిన హత్యాయత్నం దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులను కలిసి వాస్తవ పరిస్థితిని, దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్సై సందీప్ ను కలిషారు. దాడి ఘటన, కేసు నమోదు వివరాలపై ఆరా తీశారు. ఈసందర్భంగా ఎస్సై సందీప్ తో వారు మాట్లాడుతూ.... కౌంటర్ కేసు పెట్టాలని చూడడం ఫ్రెండ్లీ పోలీస్ లకు తగదన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి కేసును నీరు గార్చే ప్రయత్నం చేయొద్దని అన్నారు. బాదినేని రాజేందర్ అండదండలతోనే సర్పంచ్ భర్త మూల శ్రీనివాస్ గౌడ్ వారి అనుచరుడైన గంగారాజం తో భౌతిక దాడి చేయించి హత్య చేయడానికి ప్రయత్నం చేశారని వివరించారు. గతంలో కూడా జర్నలిస్ట్ గంగారెడ్డి పై జరిగిన 4-5 భౌతిక దాడుల పై, ఏకంగా పోలీస్ స్టేషన్ గేటు ముందే జరిగిన హత్యాయత్నం సంఘటనలపై కూడా వారు చర్చించారు. బాదినేని రాజేందర్, మూల శ్రీనివాస్ గౌడ్, గంగారాజం ల సెల్ ఫోన్ ల కాల్ డేటా బయటికి తీసి విచారణ జరిపించాలని ఎస్సై కి దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్ సూచించారు. అనంతరం వారు విలేఖరులతో మాట్లాడారు. ఇక్కడి జడ్పీటిసి బాదినేని రాజేందర్ అండదండలతోనే నిధుల దుర్వినియోగం, దోపిడీలు, దాడులు, దౌర్జన్యాలు, గంజాయి మాఫియా, హత్యలు, హత్యాయత్నాలు, అవినీతి - అక్రమాలు, అక్రమ నిర్బంధాలు, తప్పుడు కేసుల నమోదు, అధికారులపై ఒత్తిళ్లు, వినకపోతే బదిలీలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆయన సింగిల్ విండో చైర్మన్ గా ఉన్నప్పుడే ధర్మపురి పి.ఎ.సి.ఎస్. లో దొంగ తనం జరిగిందన్నారు. ఇదే బుగ్గారం నివాసి అయిన అతని డ్రైవర్ సాన చంద్రయ్య అన్యాయంగా "కోరుట్ల లాకప్ డెత్" కు గురయ్యారని గుర్తు చేశారు. అధికార పార్టీలో ఉండి కూడా తన డ్రైవర్ లాకప్ డెత్ లో చనిపోతే నేటికీ 10 పదేండ్లు కావస్తున్నా ఆ కుటుంబానికి ఎలాంటి సాయం అందించక పోవడం, న్యాయం చేయక పోవడం బాధాకరం అన్నారు. ఆనాడు శవ రాజకీయాలు చేసి ధర్నాలు, రాస్తా రోకో లు చేసిన ఇదే నాయకులకు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే సోయి ఎందుకు లేదని సుదర్శన్ సూటిగా ప్రశ్నించారు. నేడు కూడా అదే కోరుట్ల నివాసి గంగారాజం ను ఉసికొల్పి ప్రశ్నించే గొంతుక అయిన సీనియర్ జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి పై హత్యాయత్నంతో భౌతిక దాడులు చేయించడం సరైన పద్ధతి కాదని సూచించారు. మహిళా రిజర్వేషన్లు అని గొప్పలు చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వాలు, ఈ ఉన్నతాధికారులు మహిళా ప్రజా ప్రతినిధుల స్థానంలో వారి భర్తలు చెలామణి అవుతుంటే ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం హేయమైనదని ఎద్దేవా చేశారు. బుగ్గారం గ్రామాన్ని దత్తత తీసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇప్పటికైనా ప్రత్యేక చొరవ తీసుకుని ఈ దాడులపై, ఘటనలపై, బుగ్గారం జి.పి. లో జరిగిన భారీ నిధుల దుర్వినియోగం పై చట్టపరమైన చర్యలు చేపట్టేలా చూడాలన్నారు. లేనిచో ప్రజా సంఘాలను, ప్రతి పక్షాలను ఏకం చేసి "ఛలో బుగ్గారం" కు పిలుపు నిచ్చి ఆందోళన కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహిస్తామని హెచ్చరించారు. దళిత లిబరేషన్ ఫ్రంట్ జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది రాజేష్ ప్రవీణ్ మాట్లాడుతూ జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి పై జరిగిన హత్యాయత్నం దాడి కేసును రాజకీయ ఒత్తిళ్లతో నీరు గార్చేందుకే కౌంటర్ కేసు పెట్టాలని పోలీసులు చూస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు పారదర్శకంగా సరైన విచారణ జరిపి కుట్ర కేసుగా, హత్యాయత్నం కేసుగా నమోదు చేయాలని సూచించారు. లేనిచో తగు న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు. జి.పి.నిధుల దుర్వినియోగం పై కూడా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సరైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ప్రమోద్, పౌర హక్కుల నేతలు పోగుల రాజేశం, కడ రాజన్న, గ్రామస్తులు తదితులున్నారు.

prajamantalau daily pages (23-09)f_times of varha main (13-2).qxd 9/22/2023 11:51 PM Page 6



## సంప్రదాయ రీతిలో భాగవత సప్తాహాలు ప్రారంభం

(రామ కిష్టయ్య సంగన భట్ల)



**ధర్మపురి సెప్టెంబర్ 21 (ప్రజామంటలు):** రాష్ట్రంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురి పట్టణానికి ప్రత్యేకత ఉంది. గంభీర గౌతమీ (గోదావరి) నది తీరంలో వెలసిన తీర్థంగా, పలు దేవాలయాల సమాహారంతో క్షేత్రంగా, తన ఆస్థాన కవిగా, ఆస్థానానికి వన్నె తెచ్చిన కన్నడ ఆదికవిగా భావింప బడే, విక్రమార్జున చరిత్ర కావ్య కర్త పంప మహా కవి, ఆ కావ్యాన్ని తనకు అంకితం ఇచ్చిన సందర్భంగా, వేములవాడ రాజధానిగా పాలించిన చాళుక్య రాజు రెండవ అరి కేసరి ద్వారా దానమీయ బడిన బ్రాహ్మణ అగ్రహారంగా నేపథ్యం కలిగిన నేల ఇది. దేశంలోనే అరుదైన బ్రహ్మ విష్ణు మహేశ్వరుల త్రైమూర్త్య నిలయంగా విరాజిల్లుతోంది. అంతే కాదు. ఆర్ష విజ్ఞాన సంపత్తికి, సనాతన సంప్రదాయ ఆచరణలకు అనాదిగా పట్టుకొమ్మగా నిలిచి, ధర్మ ప్రచార కేంద్రంగా, సభ్యతా సంస్కృతులకు ఆలవాలంగా ఉన్న ధర్మపురి తన ప్రాచీన వారసత్వ ఆచార వ్యవహారాలను కొనసాగిస్తూనే ఉంది. అలా ఏటా భాద్రపద శుద్ధ సప్తమి నుండి పౌర్ణమి వరకు లబ్ధ ప్రతిష్ఠులు, పౌరాణికులచే భాగవత పురాణ ప్రవచనాలు జరుగు తుండడం క్షేత్ర వాసుల పురాకృత సుకృత ఫలితమే మరి. ఈ ఏడు ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన అంతర్గత శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో, దేవస్థాన ము, శ్రీ శారదా మహిళా మండలి సంయుక్త నిర్వహణలో స్థానిక పౌరాణికులు పండి తులు బ్రహ్మశ్రీ కొరిడే విశ్వనాథ శర్మ భాగవత పురాణ సప్తాహం కొనసాగిస్తున్నారు. భాగవత పురాణ శ్రవణం ద్వారా ముక్తి లభ్యం. భాగవత పురాణ శ్రవణం ద్వారా కలియుగంలో ముక్తి లభించ గలదని, భక్తిశ్రద్ధ లతో భారత ప్రాచీన ఆర్ష విజ్ఞానానికి మూలాధారాలైన పురాణాలను శ్రవణం చేయాలని సుప్రసిద్ధ పౌరా ణికులు, సంస్కృతాంధ్ర పండితులు, కొరిడే విశ్వనాథ శర్మ ఉ ద్ఘాటించారు. క్షేత్రంలో శ్రీరామలింగేశ్వరాలయంలో శ్రీశారదా మహిళా మండలి, దేవస్థానం సౌజన్యంతో ఆయన సప్తాహ కార్య క్రమాన్ని ప్రారంభించారు. సనక సనందాదులు నారదుని కి తెలిపిన విధానాన్ని, నారద పూర్వజన్మ వృత్తాంతాన్ని, పాండవుల మహా ప్రస్తానాన్ని, పరీక్షిత్తు పూర్వజన్మ నేపథ్యాన్ని సోదాహరణంగా పౌరాణికులు విశ్వనాథ శర్మ శ్రవణానందంగా చేసిన ప్రవచనాన్ని క్షేత్ర వాసులు విని తరించారు. అధికసంఖ్యలో మహిళలు హాజరైనారు. అంతకు ముందు దేవస్థానం పక్షాన ఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అభివృద్ధి కమిటీ చైర్మన్ రామయ్య, మహిళా మండలి అధ్యక్షులు విజయలక్ష్మి సభ్యులు, అర్చకులు, సిబ్బంది, పౌరాణికుల వసతి గృహాలకు వెళ్ళి, ఆహ్వానించి, మంగళ వాద్యాలతో, మేళతాళాలతో ఊరేగించి, స్వాగతించి, సుఖాసీనుల గావించి సన్మానించారు.

## గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**రాయికల్ సెప్టెంబర్ 21 (ప్రజామంటలు):** పట్టణంలో ఆర్ అర్ గార్డెన్స్ లో రాయికల్ మండలానికి చెందిన 698 మంది గృహ లక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జెడ్పీటీసీ అశ్విని జాదవ్, మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, ఏఎంసి ఛైర్మెన్ రాణి సాయికుమార్,మండల పార్టీ అధ్యక్షులు కోల శ్రీనివాస్,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు, వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, పాక్స్ ఛైర్మెన్లు ఏనుగు మల్లారెడ్డి, రాజీరెడ్డి, రాజలింగం,రైతు బందు మండల కన్వీనర్ మోహన్ రావు, ఏఎంసి వైస్ చైర్మన్ బార్కం మల్లేష్, జిల్లా ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు నాగరాజు, మండల సర్పంచ్, ఎంపీటీసీ ఫోరం ల అధ్యక్షులు శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ల ఫోరం వెంకటేష్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మహేష్, సర్పంచులు, ఎంపీటీసీ లు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జెడ్పీ చైర్మన్



**రాయికల్ సెప్టెంబర్ 21 (ప్రజామంటలు):** రాయికల్ పట్టణంలో 1 వ వార్డు గాంధీ చౌక్ వద్ద 25 లక్షలతో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ శంకుస్థాపన చేశారు. వినాయకుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జెడ్పీటీసీ అశ్విని జాదవ్, ఏఎంసి ఛైర్మెన్ రాణి సాయికుమార్, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ కిట్ల పంపిణీ

### 5 లక్షల ప్రమాద బీమాతో ఆర్థిక భరోసా.. నియోజకవర్గ ఇంచార్జ్ జనార్దన్



**జగిత్యాల సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** దేశంలో ఏ రాజకీయ పార్టీ కల్పించని విధంగా జనసేన పార్టీ సభ్యత్వంలో కార్యకర్త కుటుంబ భద్రతపై పవన్ కళ్యాణ్ దృష్టి సారించారని జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ బెక్కం జనార్దన్ అన్నారు. శుక్రవారం స్థానిక ఓ ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో జనసేన పార్టీ సభ్యత్వ కిట్లను జనార్దన్ కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ కిట్టులో పవన్ కళ్యాణ్ మనోగతాన్ని ముద్రించిన పుస్తకం, పార్టీ నోట్ బుక్, సభ్యత్వ ఐడి, జనసేన పార్టీ ఎన్నికల గుర్తు గాజుగ్లాసు, 5 లక్షల బీమాతోపాటు గాయపడితే 50 వేల తక్షణ ఆర్థిక సహాయం అందించే భరోసా కల్పిస్తున్న బ్రోచరును అందించామన్నారు. నియోజకవర్గములో 150 మందికిపైగా క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. ప్రతి పల్లెకు జనసేన్స్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జనార్దన్ తెలిపారు. రాయికల్, సారంగపూర్ గ్రామాల్లో భూతు కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మండల అధ్యక్షులు బొల్లి రాము, ఉపాధ్యక్షులు బొల్లి లక్ష్మణ్, సెక్రటరీ గొడుగు శ్రీనివాస్, గొడిసెల మనోజ్ కుమార్, పట్టణ అధ్యక్షులు చింత సుదీర్ ఉపాధ్యక్షులు కిరణ్ సింగ్, రాయికల్ మండల అధ్యక్షులు మల్లికార్జున్, సెక్రటరీ బాబు శివ కుమార్, సారంగపూర్ మండల నాయకులు తోకలశ్రీధర్, సంజీవ్, సంకీర్తన్, వీర మహిళ విభాగం మొగులోజి విజయ, పద్మ, ఉమాదేవి, స్వప్న, జన సైనికులు తదిరతులు పాల్గొన్నారు.

# హైకోర్టు కేసులో ఉన్న నెల్లుట్ల పెద్ద చెరువు శిఖం భూమి

## కాజేయడానికి రియల్ ఎస్టేట్స్ వేసిన కంకర రోడ్డును వెంటనే తొలగించాలి..

## మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్. రాజారెడ్డి



**జనగామ సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** జనగామ కలెక్టర్ కార్యాలయానికి అనుకొని ఉన్న నెల్లుట్ల పెద్ద చెరువు శిఖం భూమి హైకోర్టు కేసులో ఉన్నదని చెప్పిన వినకుండా భూమిని కాజేయడానికి కన్ను వేసిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆ భూమిలో కంక రోడ్డు వేయడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని మాజీ శాసనసభ్యులు, సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి అన్నారు. శుక్రవారం జనగామ గబ్బెట గోపాల్ రెడ్డి భవన్ లో మంగళంపల్లి జనార్దన్ అధ్యక్షతన జరిగిన సిపిఐ జనగామ పట్టణ కమిటీ సమావేశంలో సమావేశంలో రాజారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... లింగాల ఘనపూర్ మండలం లోని నెల్లుట్ల గ్రామంలో భూస్వామి ఠాగూర్ లక్ష్మణ్ సింగ్ కుటుంబానికి చెందిన 150 ఎకరాల భూమిని 12 నెలలు నీటిలో మునుగుతుందని 'భూ సీలింగ్ ట్రిబ్యునల్' కు తప్పుడు సమాచారం ఇచ్చి కబ్జా చేసిన భూమిని కమ్యూనిస్టులుగా బయటకు తీర్చి ఆనాటి కలెక్టర్ కు దరఖాస్తు చేయగా వారు దానిపై సమగ్ర విచారణ జరిపి ఈ 150 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందు తుందని, హైకోర్టు పిటిషన్ నెంబర్ డబ్ల్యు పి నం. 17046/12 గల దాని ద్వారా నడుస్తున్న దని, గతంలోని కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి భూమిపైకి వచ్చి మొత్తం శిఖం భూమిని సర్వే చేయించి హద్దులు నాటించారన్నారు. కానీ ఇటీవల కొందరు రియల్ ఎస్టేట్లు ఆ భూమిని కాజేయడానికి సూర్యాపేట రోడ్డు నుండి ఫంక్షన్ హాల్ వరకు కంకర వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తుమన్నారు.వెంటనే రోడ్డును తొలగించాలని జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వో కి దరఖాస్తులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. తక్షణ చర్యలు తీసుకొని రోడ్డును పూర్తిగా తొలగించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ భూమి కోర్టు కేసులో ఉన్నందున ఎలాంటి పర్మిషన్లు ఇవ్వకూడదని జిల్లా డిపిఓ, ఆర్డీవో ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయకూడదని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ఉత్తరాలు రాసి ఆయా కార్యాలయాలకు పంపించారని గుర్తు చేశారు.ఈ విషయమై హైకోర్టులో సిపిఐ పార్టీ రాష్ట్ర పార్టీనుండి కూడా కేసు వేయడం జరిగిందని వివరించారు. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం పార్టీ వద్ద ఉన్నదని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు దయచేసి పేదలకు దక్కవలసిన 150 ఎకరాల భూమిని అన్యాక్రాంతం చేయడానికి రోడ్లు వేయడం దారుణమన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు ఉపయోగపడే చేయాలని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ చేసిన పనిని కప్పిపుచ్చుకోవడానికి అధికార పార్టీ నాయకుల పేర్లు జిల్లాస్థాయి అధికారుల పేర్లు వాడుకోవడం కరెక్ట్ కాదని తెలిపారు. కోర్టు కేసులో ఉన్న నెల్లూరులో పెద్ద చెరువు శిఖం భూమి సర్వే నంబర్లు 153,188, 189, 191, 193, 194, 198, 199, 200, 201, 202, 205, 207, 208, 209, 210, 211, 212/2 నంబర్లు కోర్టు కేసులో ఉన్నందున దయచేసి ఎవరు ఈ నెంబర్లలో భూములు కొనుగోలు చేసి నష్టపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా అధికారులు ఈ రోడ్డును వెంటనే తొలిగించాలని, కోర్టు తీర్పు వచ్చేవరకు భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడుతారని విజ్ఞప్తి చేశారు. అక్రమంగా శిఖం భూమిలో రోడ్డు వేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని జిల్లా అధికారులను రాజారెడ్డి కోరారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, జిల్లా సమితి సభ్యులు చామకూర యాకూబ్ పట్టణ నాయకులు మోటి శ్రీశైలం పుప్పాల ఐలయ్య, కొంపెల్లి ఎల్లయ్య, గూగుల్ సఖి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీ మార్కండేయ యూత్ పోసానిపేట ఆధ్వర్యంలో అన్నదానం





**కోరుట్ల సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** వినాయక చవితి సందర్భంగా జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని పోసానిపేట గ్రామం లో గల పద్మశాలీ సంఘ భవనం ప్రాంగణంలో శుక్రవారం రోజున స్థానిక పద్మశాలీ మార్కం డేయ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు క్యాతం నాగరాజు, బత్తుల మహేష్, బత్తుల అశోక్, కుందారపు విజయ్, శ్రీరాముల దివాకర్, బత్తుల రవి బత్తుల ప్రవీణ్, బత్తుల రాజారాం, బత్తుల రోహిత్, క్యాతం గంగాధర్ తదితరులు పాల్గొని, అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు అన్ని సౌకర్యాలు కల్పించారు. వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించిన నేపథ్యంలో దాతల సహకారంతోనే పద్మశాలీ మార్కండేయ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేశామని, గత సంవత్సరం కూడ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పద్మశాలీ యూత్ నిర్వాహకులు ప్రకటించారు.

## వేస్ట్ టు వండర్ కాంపిటిషన్



**జమ్మికుంట సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** జమ్మికుంట మున్సిపాలిటీ ఆఫీస్ లో వేస్ట్ టు వండర్ కాంపిటీషన్ మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్ లాంచ్ చేశారు. పట్టణ ప్రజలకు, యువతకు మరియు స్కూల్ పిల్లలకు తెలియజేయునది ఏమనగా తేదీ 23-09-2023 నుండి 28- 09- 2023 వరకు వేస్ట్ టు వండర్ (చెత్త నుండి నూతన వస్తువును తయారు చెయ్యడం) కార్యక్రమం యొక్క రిజిస్ట్రేషన్ కలదు. కావున ఈ కాంపిటేషన్ లో పాల్గొనే వారు మీ యొక్క పేర్లను మున్సిపల్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. తేదీ 30-09-2023 న మీరు వేస్ట్ నుండి తయారు చేసిన వస్తువులను ప్రదర్శించవలసి ఉంటుంది. ప్రదర్శన అనంతరం విజేతలను ప్రకటిస్తూ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమంలో మేనేజర్ భూపాలరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, జూనియర్ అసిస్టెంట్స్, వార్డ్ ఆఫీసర్స్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ బ్యాంకు ఉపయోగించుకోండి.. ప్లాస్టిక్ ను నిషేధించండి

### మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న

**హుస్నాబాద్ సెప్టెంబర్ 22 (ప్రజామంటలు)** హుస్నాబాద్ పట్టణంలో గౌరవ సిడిఎం ఆదేశాల మేరకు 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమంలో భాగంగా పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకు ను పురపాలక సంఘ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న సందర్శించారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ.... ఇంట్లో జరిగే శుభకార్యాలకు, వివాహాలకు, అన్నదాన కార్యక్రమాలకు పట్టణంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకు ను వాడుకోవాలని, ప్లాస్టిక్ కవర్ల వాడకం, పేపర్ ప్లేట్ల వాడకం, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ స్పూన్లు, సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకుదదని, వాటికి బదులు స్టీల్ వస్తువులను వాడుకోవాలని, ప్లాస్టిక్ అనేది క్యాన్సర్ కు ముఖ్య కారణమని, ఆరోగ్యం కాపాడుకోవాలంటే స్టీల్ వస్తువులనే వాడాలని పట్టణ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్ పర్సన్ ఐలేని అనిత రెడ్డి, కమిషనర్ ఎం.ఆర్. రాజశేఖర్, కౌన్సిలర్స్ నళిని దేవి, మ్యాదరబోయిన వేణు యాదవ్, గోవిందు రవి, బొజ్జ హరీష్, కో ఆప్షన్ మెంబర్స్ ఐలేని శంకర్ రెడ్డి, ఎం.డి. ఆయుబ్, మున్సిపల్ అధికారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన ముదిరాజులు



**మహదేవపూర్ సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ కులానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ లో చేరారు మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు పలువురు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుతోపాటు మంథని నియోజకవర్గంలో పుట్ట మధుకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాబీ జెండా ఎగుర వేయడం మదన్న గెలుపు ఖాయమని పలువురు తెలిపారు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు ముదిరాజులు జోడు రాజయ్య, నేన్నెల మల్లయ్య పిట్టల రాజయ్య, జోడు శ్రీనివాస్, సలేంద్ర పోషన్న బల్ల వెంకటస్వామి, జోడు మహేందర్, జోడు మహేష్, గడ్డం సమ్మయ్య, పిట్టల స్వామి, సుంకరి సంపత్, నేన్నెల స్వామి, సుంకరి నరేందర్, పోతుల దుర్గయ్య, కాపరబోయిన మహేందర్, జోడు మహేందర్, నేన్నెలా మహేష్, జోడు రాజేందర్, సలింద్ర మహేష్, శీలం గట్టయ్య, సుమంత్, పిట్టల కిరణ్, బర్రెపిట్టల శ్రీను, మామిడి రమేష్, పలువురు బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ శ్రీపతి బాపు, పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమత, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు వేన్నపురెడ్డి, మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత కలిగిన వ్యక్తులకే ఓటు వేయండి

### టీ.ఎస్.ఎమ్.సీ అభ్యర్థి డా. జి. హనుమాండ్లు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 22 ( ప్రజామంటలు):** పదవులు వ్యక్తుల అలంకారానికి కాదని, బాధ్యత వహించే సంస్థల్లో మంచి ఫలితాలు సాధించడానికి కార్యదక్షత, దీక్ష ఎంతో అవసరం అని మాజీ స్టేట్ హెల్త్ జాయింట్ డైరెక్టర్, టీ.ఎస్.ఎమ్.సీ అభ్యర్థి డా.జి. హనుమాన్లు అన్నారు. తెలంగాణా రాష్ట్ర వైద్య మండలి ఓటర్లందరూ ఉన్నత విద్యార్హతలు, విజ్ఞత కలవా రని, రాబోవు టీ.ఎస్.ఎమ్.సీ ఎన్నికల్లో నిబద్ధత, సమర్థత, అనుభవం, కలిగిన అభ్యర్థులకు ఓటు వేయాలని సూచించారు. మన వైద్య మండలి ఎన్నికలు ప్రస్తుత రాజకీయ ఎన్నికలలా కాకూడదని, అనేక సమీకరణ లతో ఏర్పడిన ప్యానెల్లతో తికమక పడకుండా తెలంగాణా రాష్ట్ర వైద్య మండలి విధులు సమర్థవంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు తగినంత సమయం కేటాయించగల అభ్యర్థులనే టీ ఎస్ ఎం సీ సభ్యులుగా ఎన్నుకోవాలని కోరారు. . ప్రస్తుత టీ ఎస్ ఎం సీ ని పటిష్టంగా చేసేందుకు సమయం కేటాయించే వారు కావాలన్నారు. సివిల్ సర్జన్ గా ఉస్మానియా ఆసుపత్రి, గాంధీ, నిలోఫర్, దుర్గాభాయ్ దేశ్ముఖ్, దక్కన్, కామినేని, ప్రసాద్, మహావీర్ ఆసుపత్రుల్లో పనిచేశానని, స్టేట్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలోని ఎమర్జెన్సీ మెడికల్ రూమ్ ఇంచార్జీగా పనిచేసిన అనుభవం తనకుందన్నారు. తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ఈనెల 30 నుంచి నవంబర్ 30 వరకు కొనసాగుతుందన్నారు. తాము ఓటు వేసిన బ్యాలెట్ పేపర్లను ఎవరి చేతికి ఇవ్వవద్దని, నేరుగా పోస్టల్ ద్వారా టీ ఎస్ ఎమ్ సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి పంపాలని జి.హనుమాన్లు రాష్ట్రంలోని డాక్టర్లకు విజ్ఞప్తి చేశారు.

## పద్మశాలి సేవా సంఘ గణపతి వద్ద కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మహిళలు



**గొల్లపల్లి సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరత్రోత్సవాలను సందర్భంగా పద్మశాలి సేవా సంఘం భవనంలో శుక్రవారం పురోహితులు తీర్థహరి సత్యనారాయణ గారు కుంకుమ పూజ కార్యక్రమంలో ఆడపడుచులు పద్మాశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తీర్థ ప్రసాదాలు స్వీకరించి తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుండ్లగడ్డ కిష్టబావి వద్ద గణేష్ నవరాత్రులు, అన్నదానం



**జనగామ సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** జనగామ జిల్లా గుండ్లగడ్డ కిష్టబావి వద్ద గణేష్ నవరాత్రులు భాగంగా పటూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అన్నదాత పటూరి శీను సావిత్రి దంపతులు కుమారుడు సాయిరాం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రమల్ల సుధాకర్, బుచ్చిరెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, చింతకింద మల్లేశం, ఆలేటి సిద్ధిరాములు, జై మల్లేష్, గణేష్ ఉత్సవ కమిటీ గుదినేని త్రియంబకేష్, చెల్లోజు నవీన్ కుమార్, ఆకుల నరేష్, గోకిక శివాజీ, సిరిమల్లె అనిల్ కుమార్, గట్టు దామోదర్, సత్తయ్య, బాల్య యోగేష్ పాల్గొన్నారు.

### తరుణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

## డిగ్రీ విద్యార్థినీలకు అవగాహన సదస్సు



**జనగామ సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** తరుణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో డిగ్రీ విద్యార్థినిలకు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తరుణి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి జ్యోతి మాట్లాడుతూ నేటి పోటీ సమాజంలో అందరూ సమానంగా బ్రతకాలంటే అవగాహన ముఖ్యమన్నారు. అమ్మాయిల మీద జరుగుతున్న దాడులని ధైర్యంగా ఎదురుకుంటు ముందుకు వెళ్లాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా తగు జాగ్రత్తలూ తీసు కోవాలన్నారు. ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ అభిగౌడ్ మాట్లాడుతూ అందరికి సామాజిక బాధ్యత ఉండాలని అన్నారు. జనగామ జిల్లాలో యువతి, యువకులకు ఏమైనా సమస్యలు ఉన్నా ముందుండి పోరాడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి శిరీష అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనగామ అసెంబ్లీ సీటు ముదిరాజులకు కేటాయించాలి

### చౌరస్తాలో నిరాహార దీక్ష చేపట్టిన ముదిరాజ్ యువజన సంఘం



**జనగామ సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** జనగామ జిల్లా ముదిరాజ్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్ ఆధ్వర్యంలో జనగామ అసెంబ్లీ సీటు ముదిరాజులకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జనగామ చౌరస్తాలో నిరాహార దీక్షను చేపట్టారు. ఈ దీక్ష శిబిరాన్ని కోట శంకర్ ముదిరాజు, కీర్తి వీరేందర్ ముదిరాజు, పిట్టల కుమార్ ముదిరాజ్ , డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్, గౌరబోయిన సమ్మయ్య, తుపాకుల రాములు, పిట్టల సత్యం ముదిరాజు, పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పిట్టల సురేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జనగామ నియోజకవర్గంలో 50 వేల ఓట్లు ఉన్న ముదిరాజులకు జనగామ నియోజకవర్గ సీటును కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ముదిరాజ్ తల్లి పాలు తాగి పెరిగానని, హరీష్ రావు పాండవులు ఎటువైపు ఉంటే అటు విజయం సాధ్యమవుతుందని అన్నారని, బిఆర్ఎస్ పార్టీ జనగామ నియోజకవర్గ సీటును ముదిరాజులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెవ్వ కృష్ణ ముదిరాజు నిమ్మల మధు ముదిరాజు, జీడి శివాజీ ముదిరాజు, దుర్గం శివకుమార్ ముదిరాజు, నాగుల రమేష్ ముదిరాజు, ఇట్టబోయిన కళ్యాణ ముదిరాజు, నారదాసు సాయి ముదిరాజు పాల్గొన్నారు.

## రణ రంగంగా మారిన ఎమ్మార్పీఎస్ కలెక్టరేట్ ముట్టడి



**జనగామ సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధత కోసం పార్లమెంట్లో బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిని ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కలెక్టరేట్ ముట్టడిలో ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యామ్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ మేము అధికారంలోకి వస్తే వంద రోజులలోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి నేటికి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న బిజెపి ప్రభుత్వం వర్గీకరణ చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. జరిగిన పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ ఊసు కూడా ఎత్తకపోవడం బిజెపి నిర్లక్ష్యానికి బిజెపి మోసకారితనాన్ని చూపెడుతుందని అన్నారు. భవిష్యత్తులో జరగబోయే పోరాటానికి మాదిగలంతా సిద్ధం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కో ఇంచార్జి బుంజూరువిజయ్ మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు కొయ్యడ మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల మహేష్ మాదిగ సీనియర్ నాయకులు ఎడవల్లి సోమశేఖర్ మాదిగ చెరుపల్లి యాదగిరి స్వామి మాదిగ నిర్మల భాస్కర్ మాదిగ గువ్వల రవి మాదిగ గద్దల కిషోర్ మాదిగ, కొడదేటి కుమార్ మాదిగ, దర్శనాల రవి మాదిగ, విహెచ్పియస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్ మాదిగ అల్వాల నర్సింగరావు మాదిగ సందేన రవీందర్ మాదిగ, జేరిపోతుల సుధాకర్ మాదిగ, నలిమెల నాగరాజు, మచ్చ అబ్బయ్య మాదిగ, గుర్రం శాంసన్,ఆరూరి శ్రీనివాస్ మాదిగ, చాడ ఏలియా మాదిగ, గాదే శ్రీధర్ మాదిగ, నరసింగ రవి మాదిగ, కొంపల్లి అంబేద్కర్ మాదిగ, పడమటింటి నరసింహ మాదిగ, నల్ల అంజయ్య పాకాల కుమారస్వామి, అల్వాల అనిల్, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు, గుర్రం నవీన్, గుర్రం అశోక్, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా సంయుక్త కార్యదర్శి అంతగల మధు మాదిగ, సహాయ కార్యదర్శి పాలమాకుల శ్రావణ్, గాద రామచంద్రం మాదిగ, నాలుకపల్లి దయాకర్ మాదిగ, వడ్లూరి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్కార్ రేసులో బలగం, దసరా సినిమాలు






అనితర సాధ్యం అనుకున్న ఆస్కార్‌ను ఆర్ఆర్ఆర్ గెలిచి తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పింది. ఈ సినిమాలోని నాటు నాటు పాటకు గానూ బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో అవార్డు వరించింది. ఈ సినిమా ఇచ్చిన ఊపుతో పలువురు దర్శక నిర్మాతలు తమ సినిమాలను ఆస్కార్ రేంజ్‌లో ప్లాన్ చేస్తున్నారు. ఇక వచ్చే ఏడాది జరిగే ఆస్కార్ కోసం ఇప్పటి నుంచే సినిమాల ఎంపిక కోసం కసరత్తులు చేస్తున్నారు. ఇక ఇప్పటివరకు 22 సినిమాలు అధికారిక ఎంట్రీకి వచ్చినట్లు ఇన్‌సైడ్ టాక్. ఆ 22 సినిమాల్లో రెండు తెలుగు సినిమాలు కూడా ఉన్నాయి. అవే బలగం, దసరా సినిమాలు. ఇక వీటీతో పాటుగా ది కేరళ స్టోరీ, గదర్-2, రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహాని, జ్విగాటో, ద స్టోరీ టెల్లర్ వంటి పలు సినిమాలు ఎంట్రీకి వెళ్లాయి. ప్రముఖ ఫిల్మ్ మేకర్ గిరీష్ కాసరవల్లి నేతృత్వంలో 17 మంది సభ్యులతో కూడిన ఆస్కార్ కమిటీ చెన్నై వేదికగా ఆస్కార్ ఎంట్రీ కోసం దరఖాస్తు చేసుకున్న సినిమాలను వీక్షిస్తోంది. బలగం, జ్విగాటో, విడుదలై-1 సినిమాల్లో ఒకటి ఆస్కార్ ఎంట్రీ సాధించే చాన్స్‌లు అధికంగా ఉన్నాయని సమాచారం. మరి ఈ సారి ఆస్కార్స్‌కు భారత్ నుంచి ఏ సినిమాను పంపుతారో చూడాలి. ఇక ఈ మధ్యనే జవాన్ దర్శకుడు అట్లీ.. ఓ సందర్భంలో ఆస్కార్‌కు జవాన్ సినిమా కూడా నామినేషన్‌కు పంపే ఆలోచినలో ఉన్నామని చెప్పి ట్రోలర్ రాయుళ్లకు టార్గెట్ అయ్యాడు. కమర్షియల్ సినిమాను అకాడమీ అవార్డులకు పంపి ఏం సందేశం ఇవ్వాలను కుంటున్నారని నెటిజెన్లు గట్టిగానే ట్రోల్స్ చేశారు. ఇక రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహాని సినిమా కూడా ఏ విధంగా ఆలోచించి ఆస్కార్ ఎంట్రీకు రెడీ చేశారని పలువురు నెటీజన్లు కామెంట్స్ పెడుతున్నారు.

## ఆ నాలుగు జట్లే ప్రపంచకప్‌లో సెమీస్ చేరేవి

### భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్




మరో వారం రోజుల్లో వన్డే ప్రపంచకప్ మొదలు కానుంది. భారత్ వేదికగా 10 జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. అక్టోబర్ 5వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ మెగా టోర్నమెంట్‌లో మొదటి మ్యాచ్ అహ్మదాబాద్ వేదికగా ఇంగ్లాండ్, న్యూజిలాండ్ మధ్య జరగనుంది ఇక ఫైనల్ మ్యాచ్ నవంబర్ 19న జరుగుతుంది. ఇదిలా ఉంటే.. ప్రపంచకప్ దగ్గర పడుతుండటంతో.. ఇప్పటికే మాజీ క్రికెటర్లు ఈ మెగా టోర్నమెంట్ సెమీస్‌కు ఏయే జట్లు చేరుతాయో జోస్యం చెబుతున్నారు. అటు అభిమానలు సైతం.. సెమీస్ చేరేవి ఈ జట్లేనంటూ ప్రిడిక్షన్లు మొదలెట్టేశారు. మొన్నటికి మొన్న శ్రీలంక దిగ్గజ క్రికెటర్ కుమార సంగక్కర ప్రపంచకప్ విజేత భారత్ లేదా ఇంగ్లాండ్ అని చెబితే.. ఇప్పుడు భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ వన్డే ప్రపంచకప్ సెమీస్‌కు చేరేవి ఈ జట్లేనంటూ తన ప్రిడిక్షన్ చెప్పాడు. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ జట్లకు అయితే తిరుగుండదని భజ్జీ స్పష్టం చేశాడు. మరికొందరు మాజీ క్రికెటర్లు కూడా భారత్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్లే వన్డే వరల్డ్‌కప్‌కు హాట్ ఫేవరెట్స్ అని అంటున్నారు. పాకిస్తాన్, సౌతాఫ్రికాకు ఛాన్స్ ఉన్నా.. ఈ రెండు జట్లు సెమీస్ చేరడం కష్టం కావొచ్చునని మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు. అటు ఆసియా కప్ ముందు వరకు పాకిస్తాన్ జట్టు కూడా ఫేవరెట్‌గా ఉంటే.. ఆ టోర్నీ తర్వాత అంచనాలు అన్నీ తలక్రిందులు అయ్యాయి. మరోవైపు శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు ఎప్పుడు గెలుస్తాయో.. ఎప్పుడు ఓడిపోతాయో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది. ఇక చిన్న జట్లైన నెదర్లాండ్స్, ఆఫ్ఘనిస్తాన్ జట్లపై ఎలాంటి అంచనాలు లేవు. కానీ కొన్ని పెద్ద జట్ల అవకాశాలను మాత్రం ఇవి నీరుగార్చే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు. అటు వన్డే వరల్డ్‌కప్‌లో టీమిండియా జట్టును బీసీసీఐ ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇంకా ఫైనల్ స్క్వాడ్‌కు మరో మూడు రోజులు టైం ఉండటంతో.. అశ్విన్ కూడా ప్రపంచకప్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది.

### వన్డే వరల్డ్ కప్‌కు భారత జట్టు ఇదే:

రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మాన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, కెఎల్ రాహుల్(వికెట్ కీపర్), ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా(వైస్ కెప్టెన్), రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ షమీ

## టీమిండియాకు మాజీ క్రికెటర్ వార్నింగ్



భారత్-ఆస్ట్రేలియా మ్యాచ్ సందర్భంగా భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ టీమ్ ఇండియాకు వార్నింగ్ ఇచ్చాడు. మొహాలీలో ఇవాళ భారత్-ఆస్ట్రేలియా మధ్య తొలి వన్డే జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఇప్పటివరకు చాలా పేలవమైన ఫీల్డింగ్ చేసింది. కొన్ని సులభమైన క్యాచ్‌లను వదులుకోగా.. కొన్ని రనౌట్ అవకాశాలను కోల్పోయింది. దీంతో మహ్మద్ కైఫ్ టీమిండియాను హెచ్చరించాడు. ప్రపంచ కప్‌కు ముందు భారత జట్టు బ్యాటింగ్, బౌలింగ్ లో చాలా పటిష్టంగా కనిపిస్తున్నప్పటికీ.. ఫీల్డింగ్ ఒక్కటి ఆందోళన కలిగించే విధంగా ఉంది. ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి వన్డేలో టీమిండియా చేసిన తప్పులు మరోసారి బయటపడ్డాయి. ఇది చూసిన మహ్మద్ కైఫ్ టీమిండియాకు వార్నింగ్ ఇచ్చాడు. తన టోన్‌లో ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. టీమ్ ఇండియా క్యాచ్‌లు పట్టకపోతే, ప్రపంచ కప్ జారిపోతుంది. బ్యాటింగ్, బౌలింగ్ ద్వారా మ్యాచ్ గెలవవచ్చు, కానీ క్యాచింగ్ కూడా ముఖ్యమని పేర్కొన్నాడు. మొహాలీలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి వన్డేలో శ్రేయాస్ అయ్యర్ డేవిడ్ వార్నర్ ఇచ్చిన సాధారణ క్యాచ్‌ను వదిలేశాడు. ఆ సమయంలో వార్నర్ 14 పరుగులతో ఉండగా.. ఆ తర్వాత 53 బంతుల్లో 52 పరుగులు చేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్, రవీంద్ర జడేజా కూడా చెత్త ఫీల్డింగ్ చేశారు. కెప్టెన్ రాహుల్ కూడా రెండుసార్లు రనౌట్ అయ్యే సులభమైన అవకాశాలను కోల్పోయాడు. ఇదిలా ఉంటే.. ఆసియాకప్ 2023 టోర్నీలోనూ ఫీల్డింగ్ చాలా పేలవంగా ఉంది. ఈ విషయమై పలువురు మాజీ క్రికెటర్లు రోహిత్ బ్రిగేడ్‌ను హెచ్చరించారు.

## జడ్.పి. హైస్కూల్ విద్యార్థులు తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన సర్పంచ్

**మహదేవపూర్ సెప్టెంబర్ 22 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ని జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో పర్యావరణ విద్యపై అవగాహన ప్రాజెక్ట్ వర్క్ లో భాగంగా విద్యార్థులు సృజనాత్మకతతో తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ శ్రీపతి బాపు హాజరైనారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ప్రజలందరూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మట్టి విగ్రహాలని పూజించాలని అన్నారు. ప్రకృతి ఆధారంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా నిర్వహించే గొప్ప పండుగాల్లో వినాయక చవితి ఒక్కటని అన్నారు. మట్టి విగ్రహాలను పూజించి చెరువులో విమర్జనం చేయడం వెనుక వైజ్ఞాన శాస్త్రం దాగుందని అన్నారు ఔషధ గుణాలున్న 21 రకాల పత్రాలతో పూజించి చెరువులలో నిమర్జనం చేస్తే నీటి కాలుష్యం తగ్గుతుందనే విశ్వాసం ఉందని అన్నారు. పిల్లలకు ఇష్టమైన పండుగ వినాయక చవితి వినాయకుడి గుణ గణాల నుండి విద్యార్థులు యువత అనేక విషయాలు నేర్చుకోవచ్చని మీరు ఎంచుకున్న రంగంలో జీవితంలో లీడర్ గా రాణించాలంటే వినాయకుని గురించి తెలుసుకోవాలని అన్నారు. పర్యావరణ హితంపై రేపటి తరానికి అవగాహన ఉండాలని విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీసే ప్రయత్నంలో భాగంగా ఉపాధ్యాయులు ఈ ప్రాజెక్ట్ చేపట్టడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మడక మధు, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సర్దార్ సింగ్, యుపిఎస్ హెడ్మాస్టర్ తిరుపతిరెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధిక్కార స్వరం, గద్దర్ ఏడబాయె



పల్లవి:
హక్కుల కోసం కొట్లాడిన
ధిక్కారస్వరము ఏడే
దీనజన బంధువు ఏమాయె
ప్రజల పక్షము నిలిచిన
పోరాట పటిమ
ఎటువయో ఏమాయోనే
పాట అమ్మకు ప్రాణం
పోసిన ప్రజాయుద్ధనౌక గద్దర్ ఏడే
అమరుల చెంతకు పోయెనే
మధుర గానమై మదిలో నిలిచెను

చరణం:
ఉద్యమమే ఊపిరిగా పోరాటమే
ప్రాణంగా ప్రజా చైతన్య పల్లవిగా
జనం గోశే తన భాషగా ప్రజల కష్టాల్ని
తన పాటలుగా మలిచిన
ప్రజాకవి ఎటువాయనే
ఏమాయెనే ఎప్పుడొస్తాడే
ఎక్కడున్నాడె

చరణం:
మాటను రాగమయం చేసి పాటగా మలిచినోడే
దోపిడీ దౌర్జన్యాని రూపుమాప పోరు పాటై
ఉదయించినాడు

చరణం:
బాంచెను నీకాల్మొక్కతా నన్న బ్రతుకుల్లో
బాసటయై నిలిచిన ఉద్యమ దీరుడు ఏడే పోరాటాల యోధుడు
ఏ మాయే ఎటుపాయనే

చరణం:
పాటల ఊట లేడే
విప్లవ గొంతుక ఏడే
జనజీవన గీతిక ఏదే
గుండె ధైర్యము రాడే
కొండంత బలం లేడే

చరణం:
కరకరమని పొడిచేటి
పొద్దులో సూర్యుడై
ఉదయించెనే
మల మల మని మాడే
మనసుకు కమ్మని రాగమై
కడుపు ఆకలి తీర్చేనే

చరణం:
మా ఇంటి ముగ్గులో
ముగ్గై మంత్రముగ్ధుల్ని చేసేనే
పసిపాప నవ్వుల్లో
చిరునవై విరబూసినె
కొత్త ఆశై వికసించనే

చరణం:
ప్రతి పాటలో
పల్లవై పల్లవించును
ప్రశ్నించే గొంతుకై ఉద్యమించును
రాగంలో భావంలో గానంలో రంజింప జేసును

చరణం.
ఆరని అగ్ని కణం అతను
బెదరని మొండి గుణం
అతని చైతన్యం
నిరంతరం ప్రజల పక్షం అతని పోరాటం
అతని ఆరాటం

**రచన: జనగామ శంకర్**
**తెలంగాణ సాంస్కృతిక సారధి,**
**కొత్తపల్లి, జనగామ జిల్లా**

## నా పెళ్లిపై ఇంత నీచంగా రాస్తారా సాయిపల్లవి



సినిమా ఇండస్ట్రీ అన్నాక హీరో హీరోయిన్ల పై గాసిప్స్ రావడం సర్వసాధారణం. ముఖ్యంగా హీరోయిన్లు ఎవరితోనైనా కొద్దిగా క్లోజ్ గా మూవ్ అయితే గాసిప్ రాయుళ్లు వాళ్లకి ఎఫైర్లు అంట గడతూ ఉంటారు. ఇక సోషల్ మీడియా వచ్చాక ఈ గాసిప్స్ కి హద్దు పద్దు లేకుండా పోయింది. సెలబ్రెటీల ఫోటోలను తీసుకొని దాన్ని ఎడిట్ చేసి ఇష్టం వచ్చిన కామెంట్స్ పెట్టి సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. తాజాగా ఇదే పరిస్థితిని ఎదుర్కొంది నాచురల్ బ్యూటీ సాయి పల్లవి. గత మూడు రోజుల నుంచి సాయి పల్లవి సీక్రెట్ గా పెళ్లి చేసుకుందన్న వార్తలు నెట్టింట తెగ వైరల్ గా మారిన విషయం తెలిసిందే. ఓ డైరెక్టర్ ని సాయి పల్లవి సీక్రెట్ గా పెళ్లి చేసుకుందని, అందుకు సంబంధించిన ఫోటో ఇదే అని, వారిద్దరూ దండలతో ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో కొందరు షేర్ చేసి వైరల్ చేశారు. దీంతో చాలామంది నిజంగానే సాయి పల్లవి పెళ్ళి అయిపోయిందని నమ్మేశారు. అసలు ఆ ఫోటోలో ఉన్న దర్శకుడు ఎవరరో కూడా పట్టించుకోలేదు? అసలు విషయం ఏంటంటే, ఆ ఫోటో ఓ సినిమా పూజా కార్యక్రమంలో భాగంగా తీసింది. ఆ ఫోటోలో ఉన్న దర్శకుడు తెరకెక్కిస్తున్న సినిమాలో సాయి పల్లవి నటిస్తోంది. తమిళ ఇండస్ట్రీలో ఓ సినిమాకి పూజా కార్యక్రమం చేస్తున్నారంటే చిత్ర యూనిట్ మొత్తానికి దండలు వేసి.. పండితులు వారిని ఆశీర్వదిస్తారు. అలా చిత్ర బృందం మొత్తం నిలబడి ఉన్న ఫోటోలో కేవలం డైరెక్టర్, సాయి పల్లవి ఫోటోలు కట్ చేసి పెళ్లి ఫోటోగా చిత్రీకరించారు. దాంతో ఆ ఫోటో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. ఇక ఎట్టకేలకు ఈ న్యూస్ పై సాయి పల్లవి రియాక్ట్ అయింది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAG-TIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com